జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?


మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523



సంపుటి 5 సంచిక 182 | హైదరాబాద్, ఏప్రిల్ 24 ఆదివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00


# ముంచుకొస్తున్న కరెంట్ ముప్పు



కరోనా తర్వాత పారిశ్రామికంగా ఉత్పత్తి పెరిగి కరెంట్ కు డిమాండ్‌పెరిగింది. ఇటు వేసవి దృష్ట్యా విద్యుత్‌వాడకం ఎక్కువైంది. దేశంలో పవర్‌ప్లాంట్లలో బొగ్గు నిల్వలు తగ్గి డిమాండ్‌మేరకు కరెంట్ సరఫరా జరగడం లేదు. ఉత్తరాన పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు దక్షిణాన ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో దాదాపు ఎనిమిది గంటల మేర కరెంట్ కోతలు పెడుతున్నాయి. మెటల్స్, సిమెంట్‌ఉత్పత్తి చేసే పెద్ద ఇండస్ట్రీలు సహా టెక్స్‌టైల్స్ మిల్లులు, ఇతర చిన్న పరిశ్రమలపై కరెంట్ కోతల ప్రభావం తీవ్రంగా పడుతోంది. ఇండ్లల్లో విద్యుత్ వినియోగదారులు ఎండ ఉక్కపోతను తట్టుకోలేక డబ్బులు ఖర్చు పెట్టి మరీ ప్రత్యామ్నాయ మార్గాలు వెతుకుతున్నారు. ఒక బొగ్గుపైనే ఆధారపడేతే పరిస్థితి ఇలాగే ఉంటుంది. అందుకే ఇంధన వనరుల్ని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.దేశీయంగా బొగ్గు ఉత్పత్తి తక్కువగా ఉండటం, రవాణా పరిమితుల వల్ల కొద్ది సంఖ్యలోనే రైలు క్యారేజీలు నడవడం, సముద్ర కార్గో రేట్ల పెరుగుదలతో విదేశీ దిగుమతులు తగ్గడం లాంటి కారణాలతో ఇండియాలో గల అన్ని పవర్‌ప్లాంట్లలో బొగ్గు నిల్వలు తగ్గిపోయాయి. విద్యుత్ మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం.. ఏప్రిల్ 18 నాటికి విద్యుత్ ఉత్పత్తిదారుల వద్ద సగటున తొమ్మిది రోజులకు సరిపడా నిల్వలు మాత్రమే ఉన్నాయి. ఇండియాలో ఆయా రాష్ట్రాల్లో కరెంట్‌కోతలు కొత్త కానప్పటికీ ప్రస్తుత పరిస్థితి ముంచుకొస్తున్న విద్యుత్‌సంక్షోభాన్ని సూచిస్తోందని ఆల్ ఇండియా పవర్ ఇంజనీర్స్ ఫెడరేషన్ చైర్మన్ శైలేంద్ర దూబే అంటున్నారు. ఇప్పటికే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వల్ల పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. ఆ ప్రభావంతో అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. పాలసీ మేకర్లు పెరిగే ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయాలని చూస్తుండగా.. ఇప్పుడు బొగ్గు కొరత రూపంలో మరో కొత్త సమస్య దానికి తోడు కాబోతుంది. శిలాజ ఇంధనాల ద్వారానే దేశంలో 70 శాతం పవర్ జనరేట్‌అవుతుంది. బొగ్గు కొరత వల్ల వచ్చే విద్యుత్ సంక్షోభం దేశ 2.7 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే ప్రమాదం ఉంది.బొగ్గు కొరతతో తలెత్తుతున్న కరెంట్ సమస్య పరిశ్రమలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మెటల్స్, సిమెంట్, ఇతర మిశ్రమాలు ఉత్పత్తి చేసే పెద్ద ఇండస్ట్రీలు మార్కెట్‌లో విద్యుత్‌కొనుగోలు కోసం ఎక్కువ మొత్తం నిధులు ఖర్చు చేయాల్సి వస్తోంది. నోమురా హోల్డింగ్స్ సంస్థ ప్రకారం.. నిరంతర బొగ్గు కొరత దేశ పారిశ్రామిక ఉత్పత్తికి భారంగా మారుతుంది. కొరతకు సంబంధించి డిమాండ్, సరఫరా రెండింటిది సమాన బాధ్యత ఉంటుందని సోనాల్‌వర్మ నేతృత్వంలోని ఆర్థిక వేత్తలు బృందం ఒకటి ఏప్రిల్19న రాసిన ఓ స్టడీలో పేర్కొంది. దేశంలో వేసవి ప్రారంభం కావడంతోనే విద్యుత్‌డిమాండ్ బాగా పెరిగింది. అయితే బొగ్గు రవాణా చేయడానికి రైల్వే ర్యాకుల లభ్యత తగ్గడంతో పాటు బొగ్గు దిగుమతులు కూడా తగ్గాయి. దీని వల్ల డిమాండ్‌కు తగ్గట్లుగా విద్యుత్‌ఉత్పత్తి లేక ప్రభుత్వాలు గంటలపాటు కరెంట్ కోతలు పెడుతున్నాయి. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతూనే ఉన్నాయి. భారత వాతావరణ శాఖ లెక్కల ప్రకారం దేశ రాజధాని ఢిల్లీలో ఏప్రిల్ 9న 42.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఐదేండ్లలో అత్యంత ఎండ ఉన్న రోజు ఇది. టెంపరేచర్ పెరిగే కొద్దీ విద్యుత్ డిమాండ్ కూడా పెరుగుతోంది. చాలా రాష్ట్రాల్లో డిమాండ్ మేరకు కరెంట్ (మిగతా 5లో..)

# తెలంగాణలో కక్ష్య పూరిత రాజకీయం



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో కక్ష్య పూరిత రాజకీయం నడుస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షపార్టీలు, ప్రజాసంఘాలు, సోషల్ మీడియా జర్నలిస్టులపై నిర్బంధం పెట్టారని మండిపడ్డారు. పోలీసులు, మంత్రుల వేధింపులు విపరీతంగా పెరిగిపోయాయని ఆరోపించారు. ల్యాండ్, ఇసుక, లిక్కర్, బియ్యం మాఫియా రాష్ట్రంలో పని చేస్తోందన్నారు. ఇటీవల మైన్స్ మాఫియా కూడా ఇష్టారాజ్యంగా చెలరేగిపోతోందన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలుస్తామో లేదో అనే ఉద్దేశంతో టీఆర్ ఎస్ ప్రజాప్రతినిధులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ఈ తరహా వ్యవహారం ఎక్కువగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కనిపిస్తోందన్నారు. ఖమ్మంలో బీజేపీ సాధారణ కార్యకర్త సాయి గణేష్ పై స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, టీఆర్ఎస్ నేతల ప్రోద్బలంతో పోలీసులు అక్రమంగా కేసులు పెట్టారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. సాయి గణేష్ సూసైడ్ చేసుకోవడానికి కారకులు ఎవరో చనిపోయే ముందు అతడు వాంగ్మూలం ఇచ్చినా.. వారిపై పోలీసులు ఎఫ్ ఐఆర్ నమోదు చేయలేదన్నారు. ఆత్మహత్యాయత్నం చేయడం నేరమంటూ సాయి గణేష్పైనే పోలీసులు కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రానికి వ్యతిరేకంగా టీఆర్ ఎస్ నాయకులు ఢిల్లీలో ధర్నాలు చేస్తే బీజేపీ అడ్డుకోలేదని, హైదరాబాద్ లో తమ పార్టీ నాయకులు ధర్నాలు చేస్తే మాత్రం ఎందుకు అడ్డుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. జిల్లాల్లో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని ప్రశ్నించారు. (మిగతా 5లో..)

# రైల్వే బడ్జెట్‌ను పునరుద్ధరించాలి..

## సాధారణ బడ్జెట్‌తో కలపడం సరి కాదు

## బోయినపల్లి వినోద్ కుమార్



హైదరాబాద్, : రైల్వే బడ్జెట్‌ను పునరుద్ధరించాలని, సాధారణ బడ్జెట్‌తో కలపడం సరైంది కాదని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. శనివారం సికింద్రాబాద్ రైల్ కళారంగ్‌లో జరిగిన రైల్వే రిటైర్డ్ ఉద్యోగుల జాతీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ గతంలో మాదిరిగా రైల్వే బడ్జెట్‌ను ప్రత్యేకంగానే పార్లమెంటులో ప్రవేశపెట్టాలని అన్నారు. రైల్వే బడ్జెట్‌ను సాధారణ బడ్జెట్ తో కలపడంతో అగమ్యగోచరంగా మారుతోందని పేర్కొన్నారు.రైల్వే బడ్జెట్‌ను ప్రత్యేకంగా ప్రవేశపెడితే ఎన్ని కొత్త రైళ్లు రానున్నాయి, ఎన్ని కొత్త రూట్లు వస్తున్నాయి వంటి సమగ్రమైన వివరాలు తెలిసే అవకాశం ఉండదని ఆయన అన్నారు. సాధారణ బడ్జెట్‌తో కలిపి కాకుండా రైల్వే బడ్జెట్‌ను ప్రత్యేకంగానే పార్లమెంటులో ప్రవేపెట్టే విధానాన్ని పునరుద్ధరించాలని వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. రైల్వే శాఖను ప్రైవేటుపరం చేసే ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలని వినోద్ కుమార్ కేంద్రానికి డిమాండ్ చేశారు. రైల్వే శాఖను ప్రైవేటుపరం చేయడం ద్వారా రిజర్వేషన్ సౌకర్యాలను కోల్పోయి ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన (మిగతా 5లో..)

# ఆర్టీసీ పాలకవర్గం సమావేశంలో కీలక నిర్ణయాలు



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత మొదటిసారి నిర్వహించిన ఆర్టీసీ పాలకవర్గం సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తార్నాక ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా మార్చాలని నిర్ణయించామని ఆర్టీసీ ఛైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. ప్రమాదంలో చనిపోయిన ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. సుమారు 1,200 మందికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు ఇవ్వనున్నారు. మరోవైపు ఆర్టీసీకి ఆదాయం వచ్చే అన్ని మార్గాలపైనా చర్చించారు. దాదాపు 1000 కొత్త బస్సులను కొనుగోలు చేయాలని నిర్ణయించారు. దూర ప్రాంతాల కోసం ఏసీ, నాన్ ఏసీ, స్లీపర్ కోచ్ బస్సులను తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు. ఆర్టీసీ ప్రస్తుత పరిస్థితులపై చర్చించామని సంస్థ ఎండీ సజ్జనార్ వెల్లడించారు. ఆర్టీసీ సాధించిన ఫలితాలతో పాటు ఏడేళ్లుగా సంస్థకు జరిగిన నష్టంపైనా చర్చించామన్నారు. ప్రధానంగా డీజిల్ ధరలు పెరగడం ద్వారా ఆర్టీసీకి నష్టం వాటిల్లిందన్నారు. కోవిడ్ సమయంలో ప్రజలకు ఆర్టీసీ సిబ్బంది అందించిన సేవలను బోర్డు అభినందించిందని చెప్పారు. తార్నాక ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా మార్చి, సాధారణ ప్రజలకు వైద్యం అందించాలనే ప్రతిపాదనను బోర్డు ఆమోదించిందని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు.

# 75 గంటల్లోపే పార్క్ నిర్మాణం..

## స్మార్ట్ సిటీ మిషన్ చాలెంజ్‌లో గ్రేటర్ వరంగల్ ఎంపిక



వరంగల్ కార్పొరేషన్,: స్మార్ట్ సిటీ చాలంజ్ లో భాగంగా వరంగల్ నగరంలోని 13వ డివిజన్ ఎం హెచ్ నగర్లో 75 గంటల్లోపు పార్క్ నిర్మించినందుకు గ్రేటర్ వరంగల్ కు అవార్డ్ దక్కినట్లు స్మార్ట్ సిటీ మిషన్ ప్రకటించింది. అజాద్‌కా అమృత్ మహోత్సవంలో భాగంగా స్మార్ట్ సిటీస్ మిషన్ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ ప్లేస్‌మేకింగ్ మారథాన్ పబ్లిక్ స్పేస్‌లను పునరుద్ధరణ చేసిన 75 గంటల్లోగా ఈ అవకాశం కల్పించింది. (మిగతా 5లో..)

# మత సామరస్యానికి ప్రతీక భాగ్యనగరం..

## పాత బస్తీలో సీటీ సీపీ ఇఫ్తార్ విందు




హైదరాబాద్: నగరంలో ప్రతి ఉత్సవం మత సామరస్యంతో కొనసాగుతూ చారిత్రక నేపథ్యాన్ని సొంతం చేసుకుందని హోంమంత్రి మహమూద్‌అలీ అన్నారు. సిటీ పోలీసుల ఆధ్వర్యంలో చారిత్రక చౌమహల్లా ప్యాలెస్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ, నగరంలో గంగా జమునా తెహజీబ్ సంగమంగా అనేక వర్గాలు జీవనం సాగిస్తున్నాయన్నారు. రంజాన్, దసరా, క్రిస్‌మస్ వేడుకలు ఏవైనా కలిసికట్టుగా జరుపుకుంటూ దేశవ్యాప్తంగా ప్రత్యేకతను చాటుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సమ ప్రాధాన్యతనిస్తూ ప్రతి ఏటా కానుకలను అందజేస్తోందని చెప్పారు. నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ప్రభుత్వ సలహాదారు ఏకే ఖాన్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్‌ఖాన్, వక్ఫ్ బోర్డు మాజీ ఛైర్మన్ మహ్మద్ సలీం, డీజీపీ మహేందర్‌రెడ్డి, అదనపు డీజీపీ అంజనీకుమార్, రైల్వే డీజీ సందీప్ శాండిల్య, జాయింట్ సీపీలు రంగానాథ్, డీఎస్ చౌహాన్, దక్షిణ మండల డీసీపీ సాయి చైతన్య, అదనపు డీసీపీ రఫీఖ్, ఏసీపీలు బిక్షంరెడ్డి, శివరామశర్మ, ఎండీ మాజీద్‌తోపాటు పలువురు మత పెద్దలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# మహిళా జర్నలిస్టుల సమస్యలు సీఎం దృష్టికి..



హైదరాబాద్, : మహిళా జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని రాష్ట్ర మంత్రులు సత్యవతి రాథోడ్, సబితా ఇంద్రారెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణలో మహిళా జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా మీడియా సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం తరపున తోడ్పాటు అందిస్తామన్నారు. మహిళ, శిశు సంక్షేమ శాఖ తరపున మహిళా జర్నలిస్టులకు ఆర్థిక సాయం కింద ఐదు లక్షల రూపాయల సహాయం చేస్తామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని మహిళా జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. శనివారం పర్యటక భవన్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రులు సత్యవతి రాథోడ్, సబితా ఇంద్రారెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, (మిగతా 5లో..)



(మిగతా 3

## డివిజన్లో మంచినీటి సమస్యలు లేకుండా చర్యలు

**కార్పొరేటర్ ప్రవంతి కిషోర్ గౌడ్**



మేడిపల్లి, ఏప్రిల్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్లో మంచినీటి సమస్యలు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు స్థానిక కార్పొరేటర్ కొత్త ప్రవంతి కిషోర్ గౌడ్ పేర్కొన్నారు. ఈమేరకు కార్పొరేటర్ డివిజన్లోని కాలనీ వాసులతో కలిసి మంచి నీటి పైపు లైన్లు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రవంతి కిషోర్ గౌడ్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో నీటి సమస్యలు తలెత్తకుండా మంచినీటి పైపు లైన్లు వేయడం జరుగుతుందని అన్నారు. డివిజన్లో ఏలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, విడతల వారిగా డివిజన్లోని ప్రతి కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ, నీటి సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. డివిజన్లోని అన్ని కాలనీ వాసులందరూ ఐక్యమత్యంతో ఉంటేనే కాలనీలను అభివృద్ధి చేసుకోగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కాంగ్రెస్ బి బ్లాక్ ప్రధానకార్యదర్శి కొత్త కిశోర్ గౌడ్, యువజన నాయకులు ఆసర్ల బీరప్ప, కాలనీవాసులు రవీందర్ రెడ్డి, రాజి రెడ్డి, కణక రెడ్డి, ఉజ్వల్, ఉప్పలయ్య, బాల్ రెడ్డి, మల్లారెడ్డి, దేవెందర్ రెడ్డి, ప్రతాప్, మల్లేష్, ప్రశాంత్ రెడ్డి, చేతన్, వంశీదర్ రెడ్డి, ఆనంద్, రమేష్, వీరన్న, జ్యోతి బసు, గోపాల్ రెడ్డి, బీల్య నాయక్, ప్రవీణ్ కుమార్, నర్సిరెడ్డి, కోల్లు అనిల్, మహిళలు చైతన్య, జ్యోతి, రజిత, కుష్మదేవి, జాన్సీ, మమత తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మండలంలో పర్యటించిన కలెక్టర్ వీపీ గౌతమ్, ఎమ్మెల్యే సండ్ర..

తల్లాడ, ఏప్రిల్ 23 (ప్రజా పాలన న్యూస్): ఖమ్మంజిల్లా తల్లాడ మండలం లోని మల్లవరం, రెడ్డిగూడెం గ్రామంలో శనివారం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ పర్యటించారు.



ఈ సందర్భంగా మన ఊరు, మన బడి కార్యక్రమాల్లో భాగంగా అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకంలో విద్యార్థులకు అనేక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. సమాజం తీర్చదిద్ద బడేది తరగతి గదిలోనేనని, ప్రతి ఒక్క అధికారి, ప్రజాప్రతినిధులు ప్రతిరోజు స్కూల్ ల్లో తనిఖీలు చేస్తూ తమ సమయాన్ని కేటాయించాలని ఆదేశించారు. ఒకటో తరగతి నుండి 7వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలోనే విద్యాబోధన ఉంటుందని, ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియంను రానున్న విద్యా సంవత్సరంలో ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కలెక్టర్ తో పాటు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, తాసిల్దార్ శ్రీలత, ఎంపీడీవో రవీంద్ర రెడ్డి, సర్పంచులు బద్దం నిర్మల, దుగ్గిదేవర సామ్రాజ్యం, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మేడే ను అన్ని మండల కేంద్రాలలో జయప్రదం చేయాలి

**పట్టణం లోని రాయి సెంటర్ లో సమావేశం**
**సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మధు**




ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 22 (ప్రజాపాలన, ప్రతినిధి) : మేడే ను జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో జయప్రదం చేయాలని, సిఐటియు అనుబంధ సంఘాల నాయకులతో కలిసి జిల్లా కేంద్రంలోని రాయి సెంటర్ లో శనివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మధు హాజరయ్యారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో మేడే వారోత్సవాలను వాడ వాడ లో, కార్మిక కూడళ్ళలో కార్మికుల దగ్గర జెండా ఎగరవేయడానికి కార్మికులంతా నిర్ణయించుకోవడం జరిగిందని, మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముంజం శ్రీనివాస్, అల్లూరి లోకేష్, ఆనంద్ కుమార్, అంబాల ఓదెలు, సుధాకర్, చునార్కర్ శంకర్, భీమ్రావు,తదితరులు పాల్గొన్నారు.

## షాపులు కోసం దరఖాస్తు చేసుకోండి

**బెల్లంపల్లి మునిసిపల్ కమిషనర్ జంపాల రజిత**

బెల్లంపల్లి ఏప్రిల్ 23 ప్రజాపాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణం లోని సింగరేణి స్టోర్స్ వద్ద, రహదారి వెంట నిర్మించిన దుకాణాలకు, ఆసక్తిగలవారు ఈ నెల 26న సాయంత్రం నాలుగు గంటల లోపల, దరఖాస్తు చేసుకోవాలని బెల్లంపల్లి మునిసిపల్ కమిషనర్ జంపాల రజిత, శనివారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.



## పుష్కర స్నానం చేసి, ప్రత్యేక పూజలు చేసిన ప్రవీణ్ దంపతులు



బెల్లంపల్లి ఏప్రిల్ 23 ప్రజాపాలన ప్రతినిధి:బెల్లంపల్లి నియోజకవర్గం లోని వేమనపల్లి వద్ద ప్రాణహిత పుష్కరాల సందర్భంగా, శనివారం నాడు పుష్కర స్నానం చేసి ప్రత్యేక పూజలు చేసిన మంచిర్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణిగుంట్ల ప్రవీణ్ దంపతులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పుష్కరాలకోసం ఎలాంటి లోటు లేకుండా సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి పుష్కరాలకు వచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించి, ఏర్పాట్లు చేశారని, ప్రజలందరూ ప్రాణహిత వద్ద పుష్కర స్నానాలు, పూజలు చేసి వారి మొక్కులు తీర్చుకోవాలని ఆయన కోరారు.

## బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ చైర్పర్సన్ ప్రియాంక కంగు**



మంచిర్యాల బ్యూరో, ఏప్రిల్ 23, ప్రజాపాలన :బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ ప్రియాంక కంగు అన్నారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్, పి.ఎం. కేర్స్ పథకంపై కేంద్ర మహిళ శిశు సంక్షేమ శాఖ కమిషనర్, కేంద్ర ఆరోగ్యశాఖ సంచాలకులతో కలిసి దక్షిణ భారత రాష్ట్రాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా అనేక పథకాలు ప్రవేశపెట్టి సమర్ధవంతంగా అమలు చేస్తుందని, దేశంలో మారుమూల గ్రామాల స్థాయిలో సైతం అర్హులైన లబ్దిదారులకు పథకాల ఫలాలు అందేలా అధికార యంత్రాంగం పని చేయడం జరుగుతుందని తెలిపారు. కరోనా వైరస్ ప్రపంచ వ్యాప్తంగా ప్రజల జీవితాలలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని, ఈ నేపథ్యంలో దేశంలో కొవిడ్ కారణంగా మృతి చెందిన వారి పిల్లల సంక్షేమం దిశగా కేంద్ర ప్రభుత్వం పి.ఎం. కేర్స్ పథకం ద్వారా సంరక్షణ చర్యలు చేపట్టిందని, పిల్లల రక్షణ, భవిష్యత్తు కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వైద్య సేవలు, రక్షణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా స్త్రీ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ అధికారి ఉమాదేవి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, విద్య, వైద్య శాఖల అధికారులు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భోగి భద్రేశ్వర దేవాలయం జాతరకు ఏర్పాట్లు పూర్తి





తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి :తాండూరు పట్టణంలో శ్రీ భోగి భద్రేశ్వర దేవాలయం జాతర సందర్భంగా శనివారం ప్రభుత్వం జరపడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి ప్రతి సంవత్సరం ఇక్కడ రథోత్సవం వైభవంగా జరుగుతుంది జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు రథోత్సవం బసవన్న కట్ట వరకు వెళ్లి తిరిగి వస్తోంది భక్తులు అధిక సంఖ్యలో దర్శనం చేసుకున్నారు యాద సందర్భంగా దుకాణాలు వెలిశాయి ఆదివారం రోజు లంకాదహనం ఉంటుంది జాతరలో పాండు శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి



ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 22 (ప్రజాపాలన, ప్రతినిధి) : తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తెలిపారు. శనివారం ఆసిఫాబాద్ మోడల్ స్కూల్ ను సందర్శించి ఏర్పాటును తనిఖీ చేశారు. రూమ్ అలాట్మెంట్ విద్యార్థులకు సౌకర్యాల గురించి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఆసిఫాబాద్ మోడల్ స్కూల్ లో 1205, సిర్పూర్ యు పాఠశాలలో 114 మంది ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకున్నరని, ఈ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించడానికి 6 గురు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లను నియమించమని, జిల్లాలో ఆసిఫాబాద్ మోడల్ స్కూల్ లో 02, జిల్లా పరిషత్ జనక పూర్ పాఠశాలలో 01, జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో 01, బాలికల పాఠశాలలో 01, సిర్పూర్ న్యూ మోడల్ స్కూల్ లో 01, పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్ మరియాల ఉదయ్ బాబు తెలిపారు. వారి వెంట కోఆర్డినేటర్ సత్తయ్య జంబోజు, సి ఎస్, డి ఓ లు, ప్రిన్సిపాల్ ఖలీల్, చిలుకూరి సత్యనారాయణ ఉన్నారు.

## అతివేగం ప్రమాదకరం..ఎమ్ విఐ రాహుల్ కుమార్



జన్నారం రూరల్, ఏప్రిల్ 23, ప్రజాపాలన: అతి వేగము ప్రమాద కరమని ప్రతి ఒక్క వాహనాదారు రోడ్డు పై నిదానంగా వాహనం నడిపితే సురక్షితముగా గమ్యాన్ని చేసుకుంటామని మంచిర్యాల జిల్లా ఎమ్ విఐ రాహుల్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక విలేఖరులతో మాట్లాడారు. మండలానికి చెందిన ఎల్లయ్య కు సంబంధించిన కాగితాలు లేని ట్రాక్టరును సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషనులో పెట్టడం జరిగిందని అయన అన్నారు, వాహనం నడిపేటప్పుడు డ్రైవర్ లైసెన్సులతోపాటు వాహనానికి సంబంధించిన కాగితాలు దగ్గర ఉండాలని అలా లేని వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అయన పేర్కొన్నారు, కాగితాలు లేని వాహనాలు రోడ్డు పైకి తీసుకరాకుడదని ఒక్కవేళ వాహనం నడిపితే ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగితే ప్రాణము కోల్పోవడం తోపాటు బ్రతికున్న వారు నానా ఇబ్బందులు పడాల్సి వస్తుందని అయన అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



బోనకల్, ఏప్రిల్ 23 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని ఖమ్మం రోడ్ లోగల సాయిబాబా మందిరం దగ్గర మూలమలుపు వద్ద కారు, ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో ఖమ్మం పట్టణం రామన్నపేట కు చెందిన ఎం ఉదయ్ కుమార్ (35)కు బలమైన గాయాలు అయ్యాయి. ఖమ్మం నుండి వస్తున్న ద్విచక్ర వాహనం (పల్సర్) విజయవాడ నుండి ఖమ్మం వెళ్తున్న ఇన్నోవా కారుకు ఎదురుగా వచ్చిన ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తికి కాలు విరిగి బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108 ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బోనకల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉపాధి హామీ పనుల అకస్మిక తనిఖీ

**జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి.శేషాద్రి**



జన్నారం రూరల్, ఏప్రిల్ 23, ప్రజాపాలన: మండలలోని కవ్వాల్ గ్రామ పంచాయతీ లో ని చెరువులో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో చెపట్టిన చెరువుల పూడికతీత పనులను జిల్లా గ్రామీణఅభివృద్ధి అధికారి భి. శేశాద్రి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి వేతన కూలీలతో మాట్లాడుతూ దినసరి వేతనం రూ.257.00 వచ్చేటట్లుగా నిబంధనల మేరకు పనిచేయాలని అయన అన్నారు. ప్రతి రోజు పని ప్రదేశము నుండి ఉపాధి కూలీలా ఫోటోలు తీసి పంపవల్సిందిగా పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అదే విధంగా రహదారి వెంబడి నాటిన చెట్లకు నీరు పోసి, 100%చెట్లు బ్రతికేలాగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా పల్లె ప్రకృతి వనం చెట్లును కాపాడాలని గ్రామసిబ్బందికి సూచించారు.ఆయన వెంట మండల ఇంజినీర్ విలాస్ వర్మ, సాంకేతిక సహాయకుడు భీము, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి ఏప్రిల్ 23 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న మన ఊరు - మన బస్తి - మన బడి కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు, భీమిని మండలం మామిడిగూడ గ్రామంలోని, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 22 లక్షల రూపాయలతో మరియు, చెన్నపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 21 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న కాంపౌండ్ వాల్,కు ఎలక్ట్రికల్ వాటర్ సప్లై, మరియు పాఠశాల మరమత్తు పనులను ముఖ్యఅతిథిగా హాజరై పనులను ప్రారంభించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మనబడి, మనబస్తి, కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని పనులకు నిధులు మంజూరు చేస్తున్నారని, వాటి ద్వారా పాఠశాలలకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించాలని వాటిని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో భీమిని ఎంపీపీ రాజేశ్వరి-లక్ష్మణ్ , తహసిల్దార్ పరమేశ్వర్ , పిఏసిఎస్ చైర్మన్ నారాయణ , ఎంపీటీసీ సంతోష్ , సర్పంచులు ఎల్లాగౌడ్ , సంతోష్ , సవిత-విజయ్ , తులసి-రామగౌడ్ , కమల-విజయ్ కుమార్ , తెరాస నాయకులు భీమాగౌడ్ , నిరంజన్ గుప్తా , రాజయ్య , ఓం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కంఠమమహేశ్వర స్వామి కళ్యాణోత్సవం



బోనకల్, ఏప్రిల్ 23 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలో ని 2018 వ సంవత్సరం లో బోనకల్ గౌడ సంగం ఆధ్వర్యంలో నిర్మించి ప్రతిష్టించిన శ్రీ సురామాంబ కంఠమమహేశ్వర స్వామి వారి దేవాలయ మూడవ వార్షికోత్సవం సందర్భంగా బోనకల్ గౌడ సంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ సురామాంబ కంఠమ మహేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని గౌడ్ లు అందరూ భక్తి శ్రద్ధలతో ఉదయం 9 గంటలకు జలబిందెలతో ఇంటినుండి బయలుదేరి ఆలయం వద్దకు చేరుకొని అభిషేక లఘు పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమన్ని బోనకల్ మండల మాజీ జడ్.పి.టి.సి బాణోత్ కొండ ప్రారంభించారు. కళ్యాణ మహోత్సవానికి గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు. సాయంత్రం ప్రతి ఇంటినుండి బోనాలతో బయలుదేరి స్వామి వారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో బోనకల్ గ్రామ ఉప సర్పంచ్ యార్లగడ్డ రాఘవ్ గౌడ్,మోర్ల మహేశ్వరరావు గౌడ్, మరీదు రాము గౌడ్,గాలి రాము గౌడ్, యార్లగడ్డ చిన్నారసింహం గౌడ్, పోటు వెంకటేశ్వర్లు గౌడ్, బోనకల్ గ్రామ పంచాయతీ వార్డ్ మెంబెర్లు బాదావత్ హుస్సేన్,మోర్ల వరలక్ష్మీ, బాణోత్ మురళి,నందమూరి సత్యనారాయణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో వెంకట్రామా థియేటర్ పున ప్రారంభం..



తల్లాడ, ఏప్రిల్ 23 (ప్రజా పాలన న్యూస్):తల్లాడ పట్టణంలో ఉన్న శ్రీ వెంకట్రామా థియేటర్ ను శనివారం పున ప్రారంభించారు. థియేటర్ నిర్వాహకులు పాటిబండ్ల ప్రభాకర్ రావు, పూనాటి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లాడ పట్టణంతో పాటు పరిసర మండలాల ప్రజలకు వినోదం కలిగించే విధంగా అందరికీ అందుబాటులో ఈ థియేటర్ ను ప్రారంభించామని తెలిపారు. ప్రేక్షకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంశీ గౌడ్, చెరుకూరి కృష్ణారావు, యం కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక గ్రామంగా కలకొడిమ..

తల్లాడ, ఏప్రిల్ 23 (ప్రజాపాలన న్యూస్): ఆధ్యాత్మిక కేంద్రంగా ఖమ్మంజిల్లా తల్లాడ మండలంలోని కలకొడిమ గ్రామం విరాజిల్లనుంది. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ కు ఈ గ్రామం సరిహద్దులో ఉ ఒడటంతో రెండు రాష్ట్రాల ప్రజలకు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మూల బిందువు కానుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామంలో సుమారు 2 కోట్ల వ్యయంతో రామాలయం, శివాలయం ఆలయాలు నిర్మిస్తున్నారు. గ్రామస్తుల తోడ్పాటుతో పాటు దాతల సహకారంతో ఆలయ కమిటీ చైర్మన్ దిరిశాల దాసురావు, తల్లాడ జడ్పీటీసీ దిరిశాల ప్రమీల దంపతుల ఆధ్వర్యంలో ఈ ఆలయాలకు శ్రీకారం చుట్టనున్నారు.

**దాతల ఆర్థిక చేయూతతో..**

ఆలయ కమిటీ చైర్మన్ దిరిశాల దాసురావు దాతల సహకారంతో ఈ ఆలయాలను నిర్మిస్తున్నారు. తన

## 25న విగ్రహాలు, ధ్వజస్తంభం ప్రతిష్ట..

## చిరకాలం గుర్తుండేలా చైర్మన్ దాసురావు కృషి..




స్నేహితులతో పాటు సహృదయం గల దాతల నుండి విరాళాలను సేకరించి గ్రామం నడిబొడ్డున ఈ ఆలయాలను ఏర్పాటు చేస్తున్నారు.

**ఆలయం ఎదురుగా ఆహ్లాదకరమైన చెరువు..**

నూతనంగా నిర్మించనున్న ఆలయం ఎదురుగా ఆహ్లాదకరమైన చెరువు ఉంది. ఆలయానికి వచ్చే భక్తులకు చల్లటి వాతావరణం ఉ ఒడనుంది. రానున్నరోజుల్లో చెరువు పక్కన కూడా మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటు చేసే ఆలోచనలో నిర్వాహకులు ఉన్నారు.

**25న విగ్రహాలు, ధ్వజస్తంభాలు ప్రతిష్ఠ..**

ఈ నెల 25న విగ్రహాలు రెండు ధ్వజస్తంభాలు, ప్రతిష్టించనున్నారు. ఈ నేపథ్యంలో 21తేదీ నుండి వేద పండితుల సమక్షంలో హెూమాలు నిర్వహిస్తున్నారు. గ్రామంతో పాటు రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు పడాలని వేద పండితులు పూజల్లో నిమగ్నమయ్యారు.

**రెండు రాష్ట్రాల నుంచి హాజరుకానున్న భక్తులు..**

తెలంగాణకే కాక ఏపీకి కూతవేటు దూరంలో ఉన్న కలకోడిమకు తల్లాడ, కల్లూరు, వైరా మండలాల ప్రజలకే కాకుండా గంపలగూడెం మండలం నుండి కూడా భక్తులు వచ్చే అవకాశం ఉంది. విశాలమైన ప్రదేశంలో ఆలయాలు ఉండటంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఉ ఒడవు. వాటిని తగ్గట్లు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు.

**ఎనలేని కృషి చేసిన చైర్మన్ దాసురావు..**

తన చిన్ననాటి స్నేహితుల తోపాటు దాతల సహకారంతో చైర్మెన్ దాసురావు ఈ ఆలయాలను నిర్మిస్తున్నారు. బలమైన సామాజిక వర్గంతో పాటు స్నేహితులంతా ఉద్యోగాల్లో స్థిరపడటంతో వారి నుండి వివరాలు సేకరించారు. రెండు నెలలపాటు అహర్నిశలు శ్రమించి చివరికి తన చిరకాల వాంఛను నెరవేర్చనున్నారు.

**15వేల భక్తులకు అంచనాలు వేస్తున్నాం..**

ఆలయ చైర్మన్ దాసురావు..

25న ప్రతిష్టకు 15 వేలమంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నాం. వాటికి తగ్గ ఏర్పాట్లు కూడా చేస్తున్నాం. జిల్లాలో ఉన్న ప్రజాప్రతినిధులతో పాటు ప్రతి ఒక్కరికి ఆహ్వానాలు అందిస్తున్నాం. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలకు, స్నేహితులకు ,ప్రతి ఒక్కరికి దానురావు, ప్రమీల దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## కామ్రేడ్ పుసులూరు విశ్వనాథం 23వ వర్ధంతి వేడుకలు

పాలేరు ఏప్రిల్ 22 ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామ ప్రథమ గ్రామ సర్పంచ్. స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ సాయుద పోరాట ఉద్యమ నాయకులు పాలేరు సుగర్ ఫ్యాక్టరీ తొలి డైరెక్టర్ గా ఎన్నో పదవులు చేపట్టి పేద ప్రజల శ్రేయసే లక్ష్యంగా పని చేసిన కామ్రేడ్ పుసులూరు విశ్వనాథం 23వ వర్ధంతి సందర్భంగా వారికి ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు గంజికుంట్ల వెంకన్న, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు రచ్చా నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, ఘనంగా నివాళులు అర్పించారు..

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



బెల్లంపల్లి, ఏప్రిల్ 23 , ప్రజాపాలన ప్రతినిధి: బెల్లంపల్లి నియోజకవర్గం లోని భీమిని మండలానికి చెందిన 13 మంది లబ్ధిదారులకు పద మూడు లక్షల, ఒక వెయ్యి, ఐదు వందల, ఎనిమిది రూపాయల, కళ్యాణలక్ష్మి చెక్కులను, శనివారం నాడు అందించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తెరాస నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహ వార్డెన్ ను సస్పెండ్ చేయాలి



మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 23, ప్రజాపాలన: దండేపల్లి మండల కేంద్రంలోని బిసి బాలుర వసతి గృహాన్ని మద్యం అడ్డాగా మార్చిన వార్డెన్ ను సస్పెండ్ చేయాలని కోరుతూ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం రోజున జిల్లా కలెక్టర్ భారతీ హెూలికెరీకి వినతిపత్రం అందజేశారు. అనంతరం జేఏసీ చైర్మన్ చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ వార్డెన్ స్థానికంగా ఉండకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఈ ఘటన చోటుచేసుకుందన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యా సౌకర్యాల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులకు, ప్రజలకు నమ్మకం ఉండేలా వార్డెన్ మల్లేష్ ను సస్పెండ్ చేసి, ఈ ఘటనపై విచారణ జరిపించాలని, అలాగే విద్యార్థులకు మద్యం అమ్మిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బచ్చలి ప్రవీణ్ కుమార్, చేరాల వంశీ, సాగర్, వేణు, చందు, సాయి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## జితేందర్ రెడ్డి ప్రధమ వర్ధంతి ఏర్పాట్లు పరిశీలిస్తున్న కదాల ఉపేందర్ రెడ్డి..



పాలేరు ఏప్రిల్ 23 ప్రజాపాలన ప్రతినిధి :కూసుమంచి మండలం రాజుపేట గ్రామంలో రేపు జరగబోయే కీర్తీ శేషులు కందాళ జితేందర్ రెడ్డి, ప్రథమ వర్ధంతి పనులను స్వయంగా. పరివేక్షిస్తున్న పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, వారి వెంట డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్,మలిడు వెంకన్న,బాలాజీ, తదితరులు పాల్గొన్నారు

## రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 23 ప్రజాపాలన ప్రతినిధి : మంచాల మండలం వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతులను అన్ని విధాలుగా అదుకుంటాను రైతులకు లక్ష రూపాయల లోపు రుణాలు అన్ని మాపి చేసి కొత్త రుణాలు ఇస్తాను అని రైతులకు మాట ఇచ్చి ఏండ్లు గడుస్తున్నా రుణమాఫీ చేయటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది అన్నారు నాలుగు విడతలుగా రుణ మాఫీ చేస్తాను ఒకే సారి చేయాలంటే సాధ్యం కాదు అన్న ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటి విడత 25వేల రూపాయలు మాపి రెండవ విడత 50వేలు మాపి మూడో విడత75వేలు మాపి అని మూడో విడత వరకు మాపి చేస్తున్నాం అని ప్రకటన చేసాడు కానీ ఏక్కడ కూడా ఏ ఒక్క రైతుకు కూడా రుణ మాఫీ కాలేదు అన్నారు బ్యాంక్ అధికారులను అడుగుతే మీకు మాపి కాలేదు అంటున్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అబద్ధపు అమిలు ఇస్తూ రైతులను మాయ చేస్తున్నారు బ్యాంక్ లో రైతుల అప్పు వడ్డీకి వడ్డీ పెరిగి పోవటంతో బ్యాంక్ అధికారులు రైతులను నాన ఇబ్బందులు పెడుతూ నోటీస్ లు జారీ చేయటమే కాకుండా రైతుల ఇతర బ్యాంక్ ఖాతాల నుండి లావాదేవీలు జరిపిన డబ్బులు తీసుకోకుండా ఖాతా లాక్ చేస్తున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కరెంట్ కోతలు విధించటంతో వారి పంటలు ఎండి పోయి పూర్తిగా వివిధ రకాల పంటలు దెబ్బ తినటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం24గంటలు విద్యుత్ సరఫరా చేస్తుంది అని నమ్మకంతో వారి పంటలు వేసుకున్నాం కానీ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం కోతల విధించటంతో పూర్తిగా నష్టం పోయాం అని రైతులు ప్రభుత్వం పై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం ఇప్పట్టికైనా స్పందించి పూర్తి స్థాయిలో రుణమాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలి 24గంటలు రైతులకు వ్యవసాయ నికి విద్యుత్ సరఫరా చేయాలి రైతులని అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో రైతుల పక్షాన వైయస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తాం అని హెచ్చరిస్తున్నాం .

## అర్వపల్లి రమేష్ కు ఘణంగా నివాళులు అర్పించిన మారిశెట్టి వెంకటేశ్వరరావు..



పాలేరు ఏప్రిల్ 23 ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి గ్రామానికి చెందిన అర్వపల్లి రామ్మూర్తి కుమారుడు అర్వపల్లి రమేష్ సంవత్సరీకము స్థానిక సత్యసాయిబాబా మందిరంలో కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈకార్యక్రమంలో నేలకొండపల్లి సిపిఐ గ్రామ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు హాజరై అర్వపల్లి రమేష్ కు ఘణంగా నివాళులు అర్పించారు. మారిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇంత చిన్న వయసులో అర్వపల్లి రమేష్ మన మద్య లేకపోవడం చాలా బాధాకరం. రమేష్ మన మధ్య భౌతికంగా లేకపోయినా ఆయన మిగిల్చిన అనుభవాలు ఎప్పుడు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిజెపి సీనియర్ నాయకుడు భావనాసి దుర్గారావు, అర్వపల్లి రమేష్ సోదరులు అర్వపల్లి లక్ష్మినారాయణ, అర్వపల్లి క్రిష్ణమూర్తి,గెల్లా వెంకటరమణ గుప్తా, చిన్ని వెంకటేశ్వరరావు, అర్వపల్లి హరీష్, గుడిమెట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొని రమేష్ కు ఘణంగా నివాళులు అర్పించారు.

## బూచన్ పల్లిలో పశువైద్యుడు అందుబాటులో ఉండాలి

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**





వికారాబాద్ బ్యూరో 23 ఏప్రిల్ ప్రజాపాలన : బూచన్ పల్లి గ్రామంలో పశు వైద్యుడు ఉండాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సూచించారు. శనివారం మర్పల్లి మండల పరిధిలోని బూచన్ పల్లి గ్రామంలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లి"మీతో నేను"లి కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ జయాదయాకర్, మండల టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మధు ఆధ్వర్యంలో గ్రామంలో ఉదయం 7 గంటల నుండి 10:30 వరకు పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పశువుల డాక్టర్ సమస్య ఉందని డాక్టర్ కావాలని గ్రామస్తులు ఎమ్మెల్యేకు తెలుపగా స్పందించిన ఎమ్మెల్యే పశువైద్య అధికారులతో మాట్లాడి లిప్రతి శనివారం పశువుల డాక్టర్ బూచన్ పల్లి గ్రామంలో అందుబాటులో ఉండాలనిలి మల్లన్న గుడి సమీపాన పశువులను చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటినుండి పశువుల డాక్టర్ అందుబాటులో ఉంటాడని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. పంటపొలాల్లో మరియు గ్రామంలో వేలాడుతున్న కరెంటు తీగలను వెంటనే సరిచేయాలని, గ్రామంలో విద్యుత్ సమస్యలు లేకుండా చేయాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ మంచినీరు కలుషితం కాకుండా చూడాలని, భగీరథ పైపు లైన్ కోసం తీసిన కాలువల పై ప్యాచ్ వర్క్ ను వెంటనే పూర్తిచేయాలని, ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు, ప్రజలు నల్లాలకు చెర్రలు తీయకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకోవాలి: ప్రిన్సిపాల్ డా.ఆలేటి పరంజ్యోతి..



పాలేరు ఏప్రిల్ 23 ప్రజాపాలన ప్రతినిధి :ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆలేటి పరంజ్యోతి అన్నారు.శనివారం నేలకొండపల్లి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. పరంజ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు జ్ఞాన సముపార్జనకు, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే పుస్తక పఠనం అవసరమని, విషయ పరిజ్ఞానం కోసం పుస్తకాలు ఎంతో దోహదపడుతాయని పేర్కొన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ విధిగా కళాశాల గ్రంధాలయంలో ఉన్న పుస్తకాలను చదవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎన్. మాధవరావు,అధ్యాపకులు డా. నాగేశ్వరరావు, జానకిరామారావు, సి. హెచ్ శ్రీనివాస్, ఆర్ కోటమ్మ, కె.శ్రీనివాస్,ఎస్.ఎం.రఫీ,డాక్టర్ ఆర్.వెంకట్రాజం, వాణీ, విద్యార్థులు పాల్గొన్నారు.


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్పూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్పూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్పూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 24, ఏప్రిల్ 2022

## నిర్బంధాల నడుమ నేతన్న పోరుబాట!

రెక్కాడితేగానీ డొక్కాడని నేతన్నలు పోరుబాట పట్టారు. ఒక కరపత్రం, ఆ తరువాత నిర్వహించిన ఒక రౌండ్‌టేబుల్ సమావేశం రాష్ట్రవ్యాప్త మహాధర్నాకు బాటలు వేసిందంటే కార్మికుల ఆవేదన ఏ స్థాయిలో ఉందో గ్రహించవచ్చు. రెండు వారాల వ్యవధిలోనే రాష్ట్రమంతటా ఉద్యమ సెగలు విస్తరించాయి. చీమ చిటుక్కుమన్నా ఉలిక్కిపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆందోళనపై కూడా నిర్బంధాన్ని ప్రయోగిస్తోంది. మహాధర్నాకు వెళ్లొద్దంటూ నెల్లూరు, కర్నూలు, చిత్తూరు తదితర జిల్లాల్లో కార్మికనేతలకు నోటీసులు జారీ చేశారు. మిగిలిన జిల్లాల్లో మౌఖిక హెచ్చరికలు చేస్తున్నారు. ఈ ఏడాది రెండు నెలల వ్యవధిలో కృష్ణా జిల్లా పెడన పరిసర ప్రాంతాల్లో ముగ్గురు నేతన్నలు అర్థాంతరంగా జీవితాలను ముగించుకున్నారు. స్వయం పోషక రంగమైన చేనేతను కాపాడాల్సిన ప్రభుత్వాలు నామమాత్రపు తోడ్పాటును కూడా అందించగపోగా, దానిని చిదిమేసేలా నిర్ణయాలు చేస్తున్నాయి. 2021 నవంబరు నాటికి కిలో పట్టు ధర రూ.4 వేలు ఉండగా ఇప్పుడు అది రూ.9 వేలకు చేరువయ్యింది. నూలు కూడా రెట్టింపు అయింది. జీఎస్టీ భారం కూడా పెరుగుతూ పోయింది. కానీ వస్త్రాల ధరలు పెరగలేదు, దీంతో కార్మికుల మజూరీలు సగానికి తగ్గాయి. దేశంలో 35 లక్షల కుటుంబాలు, రాష్ట్రంలో మూడున్నర లక్షల కుటుంబాలు చేనేతపై ఆధారపడి జీవిస్తున్నాయి. గత బడ్జెట్‌లో చేనేతకు రూ. 380 కోట్లు కేటాయించిన కేంద్రం ఈసారి రూ. 200 కోట్లకు కుదించింది. రాష్ట్ర ప్రభుత్వం 280 కోట్లను 209 కోట్లకు తగ్గించింది. కిందటేడాది నేతన్న నేస్తం పథకం కింద ఇచ్చిన మొత్తమే 178 కోట్లు ఉండగా, ఇప్పుడు ప్రభుత్వం కేటాయించిన 209 కోట్లలో అధికభాగం ఉద్యోగుల జీతభత్యాలు, ఆఫీసు నిర్వహణకే సరిపోతుంది. మరి ఈ ఏడాది నేతన్న నేస్తం చెల్లింపుల మాటేంటి?. చేనేతపై మాత్రమే ఉత్పత్తి చేయాల్సిన చీరెలు, పంచెలు, ధోవతులు, తువ్వాళ్ళు తదితర 11 రకాల వస్త్రాలు పవర్ మిల్లుల్లో ఉత్పత్తి అవుతున్నా ప్రభుత్వం పట్టించుకున్నది లేదు. పైగా ఆప్కో ద్వారా పవర్‌లూమ్ వస్త్రాలను కొనుగోలు చేసి, వాటినే చేనేత వస్త్రాలుగా విక్రయిస్తోంది. ఇటీవల రూ. 21 కోట్ల విలువైన వస్త్రాలను కొనుగోలు చేయాలని నిర్ణయించిన ఆప్కో సంస్థ, చేనేత సహకార సంఘాల నుంచే వాటిని కొనుగోలు చేయాలనే నిబంధనలను తుంగలోకి తొక్కి 9 కోట్ల రూపాయల పవర్‌లూమ్ వస్త్రాలు కొనుగోలు చేసింది. మరో 12 కోట్లకు కొనేందుకు సిద్ధమయింది. ఇక, చేనేత కార్మికులకు 10 శాతం రాయితీతో నూలు అందించే పథకానికి ప్రభుత్వం రూ. 7 కోట్లు బకాయిపెట్టడంతో ఆ పథకం ప్రమాదంలో పడింది. కార్మికులకు ఇస్తున్న త్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని, చేనేత హెల్త్ స్కీమును, హ్యాండ్లూమ్ అడ్వజరీ బోర్డును ప్రభుత్వం రద్దు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న నేతన్న నేస్తం పథకంలో కూడా కోతల పర్వం కొనసాగుతోంది. కిందటేడాది 73,343 మందికి మాత్రమే నేతన్న నేస్తం దక్కింది. చేనేతరంగంలో అట్టడుగు శ్రేణికి చెందిన సొంత ఇల్లు లేని, షెడ్డు కార్మికులను అనర్హులుగా ప్రభుత్వం ప్రకటించడంతో లక్షా 80 వేల మంది ఈ పథకానికి దూరమయ్యారు. ఇలా ఒకదానిని మించిన అన్యాయం ఒకటి నేత కార్మికులను వెంటాడుతోంది. ఈ నేపథ్యమే ఈ నిర్ణయాత్మక పోరాటానికి దారితీసింది. చేనేతను జౌళీ శాఖ నుంచి విడదీసి, కేంద్ర బడ్జెట్‌లో 20 వేల కోట్లు కేటాయించాలని, 2021 నవంబరు నెలకు ముందున్న ధరల స్థాయికి నూలు, పట్టు, ఇతర ముడి సరుకుల ధరలు తగ్గించాలని, 50 శాతం రాయితీతో నూలు, పట్టు, రంగులు, రసాయనాలు అందించాలని, రద్దు చేసిన పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ నేడు ఉదయం 10 గంటల నుండి విజయవాడలోని ధర్నా చౌక్ వేదికగా చేనేతల మహాధర్నా నిర్వహిస్తున్నారు.

## మన ఊరు,బస్తి బడి




రాజు మదిల మెదిలే
బడులు గుడులు పదిలమని
అనుకున్నదే తడవ
ఆదేశాలు జారీ చేసె

చిన్న పెద్ద మరమ్మత్తు
లేదంటే కొత్తదంటు
మన ఊరు-బస్తి బడికి
మంచి రోజు లొచ్చె నంట

ఫోటో క్యాప్చర్ అంటూ
ఫోటో గ్రాఫరాయె మన పెద సారు

మన ఊరు -బస్తి బడులంటు
పాత జ్ఞాపకాలను నెమరేసుకొనిరి
పెద్దలు

కుర్చీలు బల్ల లంట
పెద్ద చిన్న పంతుల్లకు

డెస్క్ బెంచీ లైట్ ఫ్యాన్
గ్రీన్ బోర్డు ఆపైన
డిజిటల్ క్లాస్ రూం లంట పిల్లలకు

వంట గది వాష్ బేసిన్
తాగే నీళ్ల ట్యాపుల వెనక
బోజన శాల లంట

రన్నింగ్ వాటర్ టాయిలెట్
రంది లేదు అమ్మాయిలకు
రమ్మంటుంది మన ఊరు, బస్తీ బడి

బడి ఫీజులు పుస్తకాలు
బాధలు ఇట లేవంట

రాష్ట్ర మంత ఒకే రంగు
బడులంట బట్టలంట
కులం మతం జాతి ప్రాంతం
బేదాలిక లేవంట


అమ్మ అయ్య అని కాదు
మమ్మి డాడి మరి మాస్టరనే రోజలంట
మన పిల్లల భవితకు
మంచి రోజు లొచ్చునంట

పొలం కిరాణం హొటల్
ఇటుక బట్టీ పనులను మానండి

పలకా బలపం పట్టి
మన ఊరు- బస్తీ బడి కి
పోదాం పదండి...

-ప్రణతి తాల్క

# వాస్తవాలు దాస్తే దాగుతాయా?



నిత్యజీవితంలో కాలాన్ని నిమిషాలు, గంటలుగా కొలుచుకుంటూ ఉరుకులు, పరుగులు తీస్తుంటాంబీ డబ్బును మళ్లీ మళ్లీ లెక్కించుకుంటాంబీ ఎన్ని ఆటలు ఆడామో, పరుగులు ఎన్ని తీశామో, సరైన సంఖ్యలో గోల్స్ చేశామా లేదా అన్న గణన మనకు చాలా ముఖ్యంబీ విజయాలూ, వైఫల్యాలూ సమస్థాయిలో ఉండాలని కోరుకుంటాం. ఓట్ల సంఖ్య బేరీజు వేసుకుంటాంబీ సీట్లు రావలసినన్ని వచ్చాయో లేదో అని ఆదుర్దా పడతాం... ఇలా అంకెలూ, లెక్కింపులే మన జీవితం. కచ్చితంగా లెక్క పెట్టుకునేందుకు సిగ్గుపడాల్సిన అ వసరం లేదు మృతుల లెక్కింపు ఇందుకొక మినహాయింపు అనుకుంటాను కరోనా వైరస్ మహమ్మారి ప్రతీ చోటా మరణ మృదంగం మోగించింది. కరోనా సోకి ఎంత మంది చనిపోయారు అన్నది కచ్చితంగా ఎలా తెలుస్తుంది? కరోనా భారిన పడిన వారిని (సజీవులుగా ఉన్నప్పుడు) కనుగొని, పరీక్షించి, చికిత్స చేయడం లేదా మృతుని భౌతిక కాయానికి పోస్ట్ మోర్టం నిర్వహించడంపై ఆ ప్రశ్నకు సమాధానం ఆధారపడి ఉంది. జనాభా సాపేక్షంగా స్వల్ప సంఖ్యలో ఉన్న దేశాల్లో లేదా అత్యాధునిక ఆరోగ్య భద్రతా సదుపాయాలు ఉన్న దేశాల్లో మాత్రమే అది సాధ్యమవుతుంది 2020 సంవత్సరంలో భారత్‌కు ఆ రెండు సానుకూలతలు లేవు. కరోనా వైరస్ కారణంగా దేశవ్యాప్తంగా మరణాలు సంభవించాయి. అలా చనిపోయిన వారందరికీ రోగ నిర్ణయ పరీక్షలు నిర్వహించడం గానీ లేదా చికిత్స చేయడం గానీ జరగలేదని నిశ్చితంగా చెప్పవచ్చు. మృతదేహాలను నదుల్లో విసరివేయడం లేదా నదీ తీరాన ఖననం చేయడం జరిగిందని మనకు తెలుసు. చెప్పవచ్చిందేమిటంటే కరోనాతో ఎంత మంది ఖచ్చితంగా చనిపోయిందీ ఎవరూ లెక్కలు తీయలేదు. ఈ వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ అంగీకరిస్తున్నారు ప్రభుత్వం తప్ప. 2022 ఏప్రిల్ 22 ఉదయం వరకు కరోనా వైరస్‌తో మరణించిన వారి సంఖ్య 5,22,065 అని ప్రభుత్వం ఘంటాపథంగా చెప్పింది. కరోనా మరణాలపై జరిగిన అధ్యయనాలు ఎన్నో ప్రభుత్వం చెబుతున్న మృతుల సంఖ్యను నిరాకరించాయి. సర్కారీ సంఖ్య అబద్ధమనేది తొలుత గుజరాత్‌లో నిర్ధారణ అయింది. ప్రభుత్వాధికారులు జారీ చేసిన మరణ ధ్రువీకరణ పత్రాలు అన్నిటినీ పరిగణనలోకి తీసుకున్న ఒక వార్తా పత్రిక మహమ్మారి సంవత్సరాలలో చనిపోయిన వారి సంఖ్య, ఆ విపత్తుకు పూర్వపు సంవత్సరాలలో మరణించిన వారి సంఖ్య కంటే అధికంగా ఉందని రుజువు చేసింది. మృతుల సంఖ్యలో తేడాకు కరోనా వైరస్సే కారణమని నిర్ధారించింది. ఆ 'వ్యత్యాసం' కరోనా సంబంధిత మరణాలపై అధికారిక సంఖ్య కంటే చాలా ఎక్కువగా ఉంది, గుజరాత్ యేతర రాష్ట్రాలలోని మునిసిపాలిటీలలో కూడా నిర్వహించిన అటువంటి అధ్యయనాలలో కరోనా మరణాల సంఖ్య, ప్రభుత్వం అంగీకరించడానికి సుముఖంగా ఉన్న సంఖ్య కూడా చాలా ఎక్కువగా ఉన్నట్టు స్పష్టంగా వెల్లడయింది. భారత్‌లో కరోనా సంబంధిత మరణాల సంఖ్య 30 లక్షలని ఈ ఏడాది జనవరిలో 'సైన్స్' జర్నల్‌లో ఒక అధ్యయనం అంచనా వేసింది. 'లాన్సెట్' జర్నల్‌లో ఈ ఏప్రిల్‌లో ప్రచురితమైన రెండో అధ్యయనంలో మృతుల సంఖ్య 40 లక్షలని అంచనా వేశారు. ప్రపంచ ఆరోగ్య సంఖ్య ఆధ్వర్యంలో ఏడాది పొడుగునా జరిగిన మరో అధ్యయనం (దీని నివేదిక ఇంకా ప్రచురితం కాలేదు) కూడా కరోనా సంబంధిత మృతుల సంఖ్య 40 లక్షలని తేల్చింది (ప్రపంచవ్యాప్తంగా కరోనా సంబంధిత మరణాల సంఖ్య 90 లక్షలని అంచనా). కరోనా సంబంధిత మరణాల సంఖ్య 30 నుంచి 40 లక్షల మధ్య ఉన్నా వాటిని నివారించడంలో భారత ప్రభుత్వం విఫలమయిందని సహేతుకంగా ఆరోపించవచ్చు. కేంద్రంలో ఆరేళ్ళుగా, రాష్ట్రాలలో చాలా సంవత్సరాలుగా అధికారంలో ఉన్నా ఆరోగ్య భద్రతా సదుపాయాలను అభివృద్ధిపరచడంలో బీజేపీ ప్రభుత్వాలు విఫలమయ్యాయి. కరోనా వైరస్‌తో ముంచుకొస్తున్న ఆరోగ్య విపత్తు గురించి వైద్య నిపుణులు ముందుగానే హెచ్చరించినప్పటికీ ఆ విలయాన్ని ఎదుర్కోవడానికి సిద్ధమవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమయింది. ప్రయాణాలను నిషేధించడం, లాక్‌డౌన్ విధించడం, తాత్కాలిక ఆరోగ్య భద్రతా సదుపాయాలను సృష్టించడం, వ్యాక్సిన్లకు ఆర్డర్లు ఇవ్వడం మొదలైన విషయాలలో ప్రభుత్వం గర్హనీయమైన జాప్యం చేసింది. మహమ్మారి సంబంధిత మరణాల సంఖ్య అధికారిక గణాంకాల కంటే 6 నుంచి 8 రెట్లు అధికంగా ఉందన్న విషయాన్ని అంగీకరించడానికి ప్రభుత్వం సుముఖంగా లేకపోవడం ఎంతైనా భీతి గొల్పుతోంది. పైగా వివిధ అధ్యయనాలు జరిగిన తీరు తెన్నుల పట్ల తీవ్ర ఆక్షేపణలు తెలుపుతోంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు చెందిన నిపుణులు పాల్గొన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యయన పద్ధతిని భారత ప్రభుత్వం తప్పుపట్టింది! గణాంకాలు వివాదాస్పదం కాకపోతే మరేమవుతాయి? భారత్‌లో కటిక పేదరికం 2011లో 22.5 శాతం నుంచి 2019లో 10.2 శాతానికి తగ్గిపోయిందని ప్రపంచ బ్యాంక్ అధ్యయన పత్రం ఒకటి వెల్లడించింది. తొమ్మిదేళ్లలో పేదరికం మొత్తం మీద 12.3 శాతం తగ్గగా గ్రామీణ ప్రాంతాలలో అది 14.7 శాతం మేరకు తగ్గిపోయింది. పేదరికం తగ్గిపోయిందనే అంచనాతో నేను ఏకీభవిస్తున్నాను. అయితే ఇందుకు అనేక మినహాయింపులు ఉన్నాయి. మొదటిది%--% ప్రపంచ బ్యాంకు అధ్యయనం 2019లో నిలిచిపోయింది. ఆ తరువాత మహమ్మారి కారణంగా సంభవించిన ఆర్థిక విధ్వంసాన్ని అది పరిగణనలోకి తీసుకోలేదు. రెండోది%--% 2020 మార్చి నుంచి అన్ని అభివృద్ధి సూచకాలు అధోముఖంలో ఉన్నాయి. 2020 సంవత్సరం నుంచి 23 కోట్ల మంది ప్రజలు పేదరికంలోకి నెట్టివేయబడ్డారని అజీమ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయం అధ్యయనం ఒకటి అంచనా వేసింది. మరి 2019 దాకా సాధించినట్టుగా భావిస్తున్న ఆర్థిక విజయాలన్నీ కరోనా దెబ్బకు వ్యర్థమై పోలేదా? మూడోది%--% కరోనా విలయపు నష్టాలను మనం ఇంకా అధిగమించలేదు. కోల్పోయిన ఉద్యోగాలు తిరిగి రాలేదు. పెరిగిన కుటుంబ సంబంధిత రుణభారం అలానే ఉండిపోయింది. కొత్త ఉద్యోగ అవకాశాలు ఇంకా అరకొరగా మాత్రమే ఉన్నాయి. మరో లెక్కింపు వ్యవహారం కూడా వివాదానికి ఆస్కారమిచ్చింది. 'ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించేందుకు మేము వినియోగిస్తున్న రాబడి ప్రజలపై పన్నులు విధించడం ద్వారా సమకూర్చుకోవడం లేదు. ఎవరిమీదా మేము "కోవిడ్ పన్ను" అనే దాన్ని విధించలేదు' అని వాషింగ్టన్‌లో మన ఆర్థిక మంత్రి ఉద్ఘాటించారు. నిజమా? కేంద్ర ప్రభుత్వం 2020 -21, 2021-22 ఆర్థిక సంవత్సరాలలో ఇంధన పన్నుల ద్వారా రూ.8,16,126 కోట్లను వసూలు చేసుకుంది. భారీ లాభాలను ఆర్జించిన కారణంగా చమురు కంపెనీల నుంచి మరో రూ.72,531 కోట్లు ప్రభుత్వానికి సమకూరాయి. కొవిడ్ మరణాలను తక్కువగా అంచనా వేశామని, పేదరికం తగ్గుదలను అధికంగా చూపామని, చమురు పన్ను విధింపు వినియోగదారులపై అధిక భారం మోపిందనే వాస్తవాన్ని అసలు చెప్పనే లేదని అంగీకరించేందుకు సిగ్గుపడవలసిన అవసరమేముంది?

# ఉద్యమస్థాయిలో కులాంతర వివాహాలు!

మత ప్రమేయం లేని, కులరహిత సామాజిక వ్యవస్థ మన భారతదేశంలో సాధ్యమా? మరీ ముఖ్యంగా కులజాడ్యం, మతతత్వం విస్తరిస్తున్న ఈ వర్తమాన కాలాన కుల నిర్మూలన ఉద్యమం కొనసాగగలదా? నిస్సందేహంగా సాధ్యమేనని మన చరిత్ర నిరూపిస్తున్నది. జాతీయోద్యమ కాలానికి పూర్వం, ఆ తర్వాత సామాజిక సంస్కరణల కోసం ఉద్యమించిన బ్రహ్మసమాజం, ఆర్యసమాజ్, ఫూలే, అంబేద్కర్, నారాయణగురు లాంటి సంస్కర్తల కృషి కొంతమేర ఫలించింది. కమ్యూనిస్టు, సోషలిస్టు పార్టీల ప్రజా ఉద్యమాల్లో భాగంగా, కులాంతర, మతాంతర వివాహాలకు ప్రోత్సాహం లభించింది కొంత సాంఘిక భద్రత కలిగింది నూతన తరాలలో అవగాహన పెరిగింది. గతంలో కులాంతర వివాహాలనేవి కేవలం ఆదర్శమని భావించిన ఈ సమాజంలోనే ఇప్పుడు అవసరమైన (సర్దుబాటు) వివాహాలుగా మారిన మాట కూడా వాస్తవం. కులాల అంతరాలతో కునారిల్లిన ఈ భారతీయ సామాజిక చట్రాన్ని సంస్కరించాలనే ఉద్యమం ఆశించినంతగా ఊపు అందుకోలేదు. ప్రస్తుతం ఓట్ల రాజనీతితో ముడిపడిన మన ప్రజాస్వామిక రంగంలో, కులాల ఓటుబ్యాంకు రాజకీయాలను అన్నివిధాలా ప్రోత్సహిస్తున్న రాజకీయవేత్తల ఆత్మవంచనను విస్మరించలేం. హోదాతో పాటు కులాన్ని ఒక బ్రాండ్ నేమ్‌గా వాడుకోవాలనే మేధావుల, విద్యాధికుల వర్గం ఒకటి ఈ కుల చట్రాన్ని మరింత పటిష్టంగా తీర్చిదిద్దే ప్రయత్నంలో ఉంది. మరోవైపు రాజ్యాధికార దిశలో పోటీపడుతున్న ఆయా కులసంఘాలు చీలికవాదాలను ప్రోత్సహిస్తున్నాయి. ఇలాంటి తిరోగామి నిరాశాజనిత నేపథ్యంలోనే ఒక ప్రత్యామ్నాయ ప్రజాసంస్కృతిని, వర్ణాంతర (మతాంతర) వివాహాలను ఉద్యమస్థాయిలో నిర్వహించవలసిన అవసరం ఉంది. అనేక రకాల ప్రతికూల పరిస్థితుల్లో కూడా గత 50 సంవత్సరాలుగా తెలుగునాట (ఆం.ప్ర.) కులనిర్మూలన సంఘం తన పరిధిలో నిరంతరంగా కులనిర్మూలనకు పాటుపడుతున్నది. కులాంతరమతాంతర వివాహాలకు చేదోడువాదోడుగా ఉన్నది. గతంలో చట్టపరంగా, ప్రతికూల శక్తుల పరంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నది. ఈ సంఘంలో మేము కూడా క్రియాశీలంగా ఉన్న వాళ్లమే. వ్యక్తిగతంగా నేను, మిత్రులు జ్వాలముఖితో పాటు ఇతర ప్రజాసంఘాల కార్యకర్తల ఉమ్మడి కృషితో, పౌరహక్కుల (ప్రజాస్వామిక హక్కుల) సంఘాలు, వామపక్ష రచయితల సంఘాల తోడ్పాటుతో ఎన్నో కులాంతర, మతాంతర వివాహాలు చేయగలిగాము. స్వయంగా నేను, మా పిల్లలు కులాంతర వివాహాలు చేసుకున్న వాళ్లమే. జ్వాలాముఖి కుటుంబంలో ఒక మతాంతరతో పాటు కులాంతర వివాహాలు జరిగాయి. ఆచార్య కె.కె. రంగనాథాచార్యులు, వారి పిల్లలు కూడా ఈ కులరహిత మార్గంలోనే జీవిస్తున్నారు. డా. యన్. గోపి, నాళేశ్వరం శంకరంతో పాటు మరెందరో ఆదర్శంగా ఉన్నారు. ఇక కుల నిర్మూలన సంఘం ఆనాటి సంస్థాపకులైన సురమౌళి, లవణం, నాగేశ్వర్, జి. వీరాస్వామి, జస్టిస్ పున్నయ్య, డిజె రామారావు లాంటి పెద్దలు ఈ సామాజిక సంస్కరణల చరిత్రలో నిలిచిపోయారు. ఈనాటికీ అదే సంఘం తన స్థాయిలో నిరుత్సాహపడకుండా కులరహిత సమాజ ఆశయాన్ని ఆచరణలో నిజం చేస్తున్నది. మిత్రులు దేవదత్, లక్ష్మీనాగేశ్వర్, వహీద్ జ్యోతి, గాంధీ, బాబూరావు తదితరులను నేను మనసారా అభినందిస్తున్నాను. చివరగా ఈ కులరహిత సామాజిక నిర్మాణంలో ఆచరణరీత్యా ఆత్మపరిశీలన చేసుకోవలసిన అంశాలు (యదార్థాలు) కాలదోషం పట్టిన అగ్రకుల బ్రాహ్మణీయ ఆచార వ్యవహారాలు, సంప్రదాయాల ఆధిపత్యానికి బదులుగా వామపక్ష ఉద్యమకారులు, ప్రజాసంఘాల సభ్యులు నిరాడంబరంగా వివాహ తదితర సామాజిక కార్యకలాపాలలో ప్రత్యామ్నాయ సంస్కృతిని ఆచరించగలుగుతున్నారా? కుల నిర్మూలన ఆదర్శ వివాహాలు చాలావరకు తిరిగి భార్యాభర్తల వైపు కులాలలోనే జరుగుతున్నాయి తప్ప, బిసి, ఎస్సీ, ఎస్టీలను అంగీకరించడం లేదు. అయితే కొత్తతరంలోని యువతీయువకుల కెరీర్ దృష్టి, సహజమైన ప్రేమబంధాలు (లేదా వ్యామోహాలు), ఆడంబరాల ప్రలోభాలు, ధనికస్వామ్య మానసికతను (వ్యాపార మనస్తత్వాన్ని) అంత సులువుగా అధిగమించలేము. హేతువాద దృష్టిని, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని, సామాజిక బాధ్యతను, విద్యాబోధనలో భాగం చేయగలిగితేనే ఇది సాధ్యం!

# ముందు ముద్దులు.. ఇప్పుడు పిడి గుద్దులు

## నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ



నరసరావుపేట.ఏప్రిల్ 22. (ప్రజాపాలన ప్రతినిధి) : సీఎం జగన్మోహన్ రెడ్డి తీరు పై ప్రజా చైతన్య యాత్రలో బాదుడే బాదుడు కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ ధ్వజం. అధికారం లోకి రాకముందు ముద్దులు మీద ముద్దులు పెట్టిన జగన్ తీరా అధికారం వచ్చాక ఇష్టానుసారంగా ధరలు పెంచి ప్రజల పై పిడిగుద్దులు గుద్దుతున్నాడని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ధ్వజమెత్తారు.నరసరావుపేట పట్టణ శివారులోని శ్రీనివాస గిరిజన కాలనీలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు.ఈ ప్రజా చైతన్య యాత్రలో స్థానిక టీడీపీ నాయకులతో కలిసి గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ధరల మోతతో ప్రజలకు వాతలు పెడుతుందని డా.చదలవాడ విమర్శించారు. శ్రీనివాస గిరిజన కాలనీలో బాదుడే బాదుడు కరపత్రాలు ఇంటింటా పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి విద్యుత్ కోతలతో ఎదురయ్యే సమస్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఇంటింటికి వెళ్లి పెరిగిన ధరల వివరాలున్న కరపత్రాలు, కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు మంచి పెట్టారు.రాష్ట్ర ప్రజల పై ప్రభుత్వం మోపుతున్న పన్నులు, చార్జీల బాదుడును భరిస్తే వచ్చేసారి ప్రజలను వైసీపీ ప్రభుత్వం అధోపాతాళానికి తొక్కేస్తుందని డా??చదలవాడ ధ్వజమెత్తారు.రాష్ట్ర ప్రభుత్వం కరెంటు,బస్సు చార్జీలను పెంచి పేద ప్రజల పై మోయలేని భారం వేసిందని ఆరోపించారు. ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వం దేయమని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం పన్నుల పేరుతో ప్రజల పై పన్నుల పెనుభారం మోపుతోందన్నారు.ప్రజల పై వైసీపీ ప్రభుత్వం మోపిన అధిక ధరలను నిరసిస్తూ బాదుడే బాదుడు కరపత్రాలు పంపిణీ కార్యక్రమానికి అనూహ్యస్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కడియాల రమేష్,పూదోట దానయ్య,మనుకొండ జాహ్నవి, శేఖర్,సుజాత,పూదోట సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మహిళా జర్నలిస్టుల సమస్యలు సీఎం దృష్టికి..

(మొదటి పేజీ తరువాయి)

మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ పాల్గొన్నారు.అనంతరం మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా మహిళా జర్నలిస్టులు 400 మందే ఉన్నారని, వారి సంఖ్య పెరగాల్సివుందన్నారు. సాంకేతికత విస్తరిసున్న నేపథ్యంలో వృత్తిపరంగా మహిళలు నిలదొక్కువాలన్నారు. ఇటీవల జరిగిన దళిత జర్నలిస్టుల శిక్షణలో రెండు వేలమంది దళితులు పాల్గొనడం సామాన్య విషయం కాదన్నారు. ఈ ఏడాది జరిగిన మహిళా దినోత్సవం రోజున మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా మహిళా జర్నలిస్టులను సన్మానించామని ఆమె గుర్తు చేశారు. వంటింట్లో కూరగాయలు తరిగే కత్తి, జర్నలిస్టుగా కలం పట్టి రెండింటిని సమర్థవంతంగా నిర్వహించగల శక్తి మహిళా జర్నలిస్టులకు ఉందన్నారు. రాజకీయాల్లో మహిళలను ప్రోత్సహించన ఘనత మాజీ సిఎం ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు.విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత సిఎం కేసీఆర్ ఒక్కో రంగాన్ని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. సమాజంలో మహిళలు వివక్ష స్టేజ్‌ను దాటేశారన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచితంగా విద్యనందించే ప్రతిపాదనను సిఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని ఆమె హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమ కాలంలో మహిళా జర్నలిస్టు పాత్ర మరిచపోలేదని అన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. జర్నలిజంలో మహిళ పాత్ర ముఖ్యమైనదని, రాసే ప్రతి అక్షరంతో సమాజంలో మార్పు తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. మీడియా కార్యాలయాల్లో పని చేసే మహిళ జర్నలిస్టులకు సంబంధించి వర్క్‌ప్లేస్ వేధింపులపై కమిటీని వేయాలని ఆమె సూచించారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నప్పటికీ వారి పట్ల ఇంకా వివక్ష కొనసాగడం దురదృష్టకరమన్నారు. మహిళల్లో ప్రతిభ తక్కువేమీ లేదని, కాకపోతే వారికి అవకాశాలు దక్కడం లేదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

## ముంచుకొస్తున్న కరెంట్ ముప్పు

(మొదటి పేజీ తరువాయి)

సరఫరా చేయలేక ప్రభుత్వాలు కోతలు విధిస్తున్నాయి. విద్యుత్ఎక్స్ఛేంజీలో యూనిట్‌ధర కూడా గతంతో పోలిస్తే విపరీతంగా పెరిగింది. ఒకవైపు పారిశ్రామిక ఉత్పత్తి పునరుద్ధరణ తర్వాత విద్యుత్‌డిమాండ్ పెరగగా, ఇప్పుడు వేసవిలోనూ కరెంట్‌వాడకం పెరగడంతో డిమాండ్‌కు తగ్గ సరఫరా జరగడం లేదు. మార్చి 2021 నాటికి స్థూల దేశీయోత్పత్తి 6.6 శాతం తగ్గిపోయిన తర్వాత దేశం తిరిగి వృద్ధి సాధించాలని ఆశించింది. అయితే ద్రవ్యోల్బణం మార్చిలో 17 నెలల గరిష్ట స్థాయికి పెరిగింది. ఇది సెంట్రల్ బ్యాంక్ అంచనాల లక్ష్యం 6 శాతం కంటే ఇది ఎక్కువ కావడం గమనార్హం. కరెంట్ కోతల వల్ల దేశంలోని పశ్చిమ, దక్షిణ ప్రాంతాల్లోని కొన్ని టెక్స్‌టైల్ మిల్లులు ఉత్పత్తి బంద్ పెట్టాయి. కరెంట్ కోతలతో ఉత్పత్తి చేయడం లేదని, పెరిగిన ధరల దృష్ట్యా డీజిల్‌తో నడిచే జనరేటర్లు వాడలేని పరిస్థితి ఉందని ఇతర ప్రత్యామ్నాయాలు కూడా పెద్దగా లేవని కాటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు అతుల్ గణత్రా తెలిపారు. చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమలదీ అదే పరిస్థితి. తరచూ కరెంట్ కోతలతో డీజిల్‌జనరేటర్ వాడకం పెరిగి తమకు వచ్చిన దాంట్లో ఎక్కువ మొత్తం డీజిల్‌కే వెచ్చించాల్సి వస్తోందని బిహార్‌లోని మెకానిక్ షాపుల ఓనర్లు వాపోయారు. ఇండియాలో గల అన్ని పవర్‌ప్లాంట్లలో బొగ్గు నిల్వలు తగ్గిపోయాయి. విద్యుత్ మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం.. ఏప్రిల్ 18 నాటికి విద్యుత్ ఉత్పత్తిదారుల వద్ద 9 రోజులకు సరిపడా నిల్వలే ఉన్నాయి. ఈ నెల ప్రారంభంలో ఉత్పత్తిని 27 శాతం పెంచినప్పటికీ, ఆసియాలోని అతిపెద్ద బొగ్గు గనులు నిర్వహిస్తున్న ప్రభుత్వ యాజమాన్యంలోని కోల్ ఇండియా లిమిటెడ్ కరెంట్‌డిమాండ్‌కు తగినట్లుగా ఉత్పత్తి పెంచలేకపోయింది. రాష్ట్రాల్లో విద్యుత్ డిమాండ్ పెరగడంతో దేశవ్యాప్తంగా థర్మల్ ప్లాంట్లు బొగ్గు కొరతతో సతమతమవుతున్నాయని ఆల్ ఇండియా పవర్ ఇంజనీర్స్ ఫెడరేషన్ చైర్మన్ దూబే తెలిపారు. కోల్ ఇండియా ఉత్పత్తిని పెంచడంపై దృష్టి పెట్టకపోవడం కారణంగా వేసవిలో బొగ్గు కొరత చాలా కాలంగా ఒక సాధారణ వ్యవహారంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కరోనాతో పారిశ్రామిక ఉత్పత్తి తగ్గినప్పుడు కరెంట్‌డిమాండ్ కూడా తగ్గింది. అప్పుడు విద్యుత్‌సమస్యేమీ రాలేదు. కానీ ఇప్పుడు పరిశ్రమలు వాటి కార్యకలాపాలు కొనసాగిస్తున్నందున తిరిగి డిమాండ్ పెరిగింది. నైరుతి రుతుపవనాలు మొదలైతే వర్షాలతో మైన్స్‌లో బొగ్గు తీయలేని పరిస్థితి ఉంటుందని, రోడ్లు కూడా రవాణాకు అంత బాగుండవని అప్పుడు బొగ్గు కొరత మరింత తీవ్రమయ్యే అవకాశముంటుందని నిపుణులు చెబుతున్నారు.ఈ పరిస్థితుల్లో.. 2070 నాటికి జీరో న్యూట్రాలటీ దిశలో సరైన అడుగులు పడతాయా అన్నది సందేహం. సదా బొగ్గుపై ఆధారపడే పరిస్థితి తప్పి, సౌర, పవన విద్యుత్‌వంటి పునర్వినియోగ ఇంధనాల ఉత్పత్తి సామర్థ్యాల్ని పెంచుకోకపోతే మన భవిష్యత్ అంధకారమే. పాలకులారా తస్మాత్ జాగ్రత్త!.

## రైల్వే బడ్జెట్‌ను పునరుద్ధరించాలి..

(మొదటి పేజీ తరువాయి)

నిరుద్యోగ యువతీయువకులకు తీరని అన్యాయం జరుగుతుందని వినోద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇండియన్ రైల్వే శాఖ రవాణా, ఉద్యోగ అవకాశాలు కల్పించే రైల్ గ్రిడ్‌గా ప్రపంచంలో అమెరికా, రష్యా, చైనా తర్వాత 4వ అతిపెద్ద సంస్థ అని ఆయన తెలిపారు. ఇండియన్ రైల్వే ఒక లక్ష 23 వేల 542 కి.మీ. ట్రాక్స్ కలిగి ఉందని, 7,300 రైల్వే స్టేషన్స్ ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 8.1 బిలియన్ ప్రయాణీకులను, 1.23 బిలియన్ సరుకులను గమ్యాన్ని చేర్చిన ఘనత ఇండియన్ రైల్వే శాఖకు దక్కుతుందని, సుమారు 1.3 బిలియన్ ఉద్యోగులు కలిగిన శాఖ అని వినోద్ కుమార్ వివరించారు. అంతటి ఘన చరిత్ర కలిచిన రైల్వే శాఖను ప్రైవేటుపరం చేయడం తగదని, రైల్వేను ప్రైవేటు పరం చేసే ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## 75 గంటల్లోపే పార్క్ నిర్మాణం..

(మొదటి పేజీ తరువాయి)

రెండు విడతలలో నిర్వహించిన పోటీలలో దేశవ్యాప్తంగా 143 స్మార్ట్ సిటీ నగరాలు పాల్గొనగా గెలిచిన ఉత్తమ 6 విజేతలలో గ్రేటర్ వరంగల్ నిలిచింది. వరంగల్ తోపాటు భువనేశ్వర్, ఇంఫాల్, కొహిమా, శ్రీనగర్, పింప్రి-చించ్వాడ్ నగరాలు ఈ అవార్డులను గెలుచుకున్నాయి.

## టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీగా గోకవరానికీ చెందిన గుణిపే భరత



గోకవరం ప్రజాపాలన విలేకరి ఏప్రిల్ 23 :తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలను గుర్తించి రాష్ట్ర స్థాయిలో పదవ ఇప్పించిన జ్యోతుల నెహ్రూ జగ్గంపేట మాజీ శాసనసభ్యులు , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు. మరియు కాకినాడ పార్లమెంటు టిడిపి పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ గారు దివ్య ఆశీస్సులతో గోకవరం మండలానికి చెందిన గుణిపే భరత్ ను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ సెక్రెటరీగా నియమించడం జరిగినది. నిన్న టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర టిడిపి పార్టీ అధ్యక్షులు గౌరవ శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు అధికారపూర్వకంగా నియామక పత్రం రిలీజ్ చేసినారు. ఈ పదవి బాధ్యతలు అప్పగించిన నెహ్రూ నవీన్ లకు రుణపడి ఉంటానని వారికి ప్రత్యేక ధన్యవాదములు భరత్ తెలియజేసినారు. పార్టీ కొరకు మరింత కృషి చేస్తానని కష్టపడే ప్రతీ కార్యకర్త కు తగిన గుర్తింపు ఉంటాదని భరత్ అన్నారు. భవిష్యత్తులో జ్యోతుల నెహ్రూ మళ్లీ ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రి పదవి లభించేలా , నవీన్ కాకినాడ ఎంపీ అయ్యేలాగా. మరియు తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అయ్యేలా పార్టీ కోసం పగలు రాత్రులు కష్టపడి పని చేసేలా నాకు అప్పగించిన బాధ్యత కు తగు న్యాయం చేస్తానని భరత్ పత్రిక మిత్రులకు తెలియజేయడమైనది ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు భరత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినా రు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మంగరౌతీ రామకృష్ణ కొందరు నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు .

## రాకెట్ రంగం లో ఇస్రో శక్తీ అఖండ భారత దేశానికి కీర్తి: మాజీ ఇస్రో శాస్త్రవేత్త శివ ప్రసాద్



నరసరావుపేట.ఏప్రిల్ 23.(ప్రజాపాలన ప్రతినిధి) :రాకెట్ సైన్స్ లో ఇస్రో లేక పొతే మనము బతకలేము అని మాజీ ఇస్రో శాస్త్రవేత్త యల్లా శివప్రసాద్ అన్నారు. శనివారం జె ఎన్ టి యూ నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ డిపార్టుమెంటు వారు నిర్వహిస్తున్న సాంకేతిక సమ్మెళనం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గా శాస్త్రవేత్త శివ ప్రసాద్ మాట్లాడుతు తూ మన దేశములో విక్రమ్ సారాభాయ్ అబ్దుల్ కలాం లాంటివారు ఇస్రో లో పనిచేసి భారత దేశ సామాన్య ప్రజల జీవనశైలి పెరగాలి అని అహర్నిశలు దేశసేవకు అంకితమైన వ్యక్తులు అని తెలిపారు. రాబోవు రోజులలో మంగళ్యాన్ సాటిలైట్ ద్వారా సూర్య శక్తి గ్రహానికి చుట్టు ఉండి పరిశోధన చెయడం జరుగుతుంది అని తెలిపేరు భారతదేశము ఇస్రో లేకపోతే ప్రపంచ దేశాలతో పోలిస్తే ఎంతో వెనుకబడి ఉండేవాళ్లము అని ఇస్రో శక్తి మనదేశ భక్తి అని అన్నారు ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ %జష్ట్ర% శ్రీనివాసరావు గారు వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె శోభన్ బాబు ప్రొగ్రామ్ కో ఆర్డినేటర్ శ్రీమతి ఐ ఫణిసుష్మా %ణతీ% సులోచేనా స్టూడెంట్ కో ఆర్డినేటర్ సాయికుమార్ రాథోడ్ వివిద విభాగ అధిపతుల అద్యాపక అధ్యాపకేతర సిబ్బంది వివిద కళాశాలనుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

## నమ్మకం, నాణ్యతే లివ్యాపార విజయానికి సూత్రం

### కె వి ఆర్ మార్ట్ వార్షికోత్సవ వేడుకల్లో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు అంబటి



సత్తెనపల్లి: కె వి ఆర్ (కళ్ళం విజయభాస్కర్ రెడ్డి) మార్ట్ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం వావిలాల గోపాలకృష్ణయ్య వాణిజ్య దుకాణ సముదాయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా వినియోగదారులు ప్రోత్సహించేందుకు మార్ట్ నిర్వాహకులు విజయభాస్కర రెడ్డి ఏర్పాటుచేసిన లక్కీ డీప్ ను మంత్రివర్యులు తీసి విజేతలను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారంలో విశ్వసనీయత, నాణ్యత ముఖ్యమని, ఇదే విజయానికి సూత్రమన్నారు. సరసమైన ధరలకే అన్నివర్గాల వినియోగదారులకు అందుబాటులో ఉండేలా వ్యాపారం సాగించి అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఆయనతోపాటు మున్సిపల్ నాయకులు చలంచర్ల సాంబశివరావు, ఏఎంసీ చైర్మన్ రాయపాటి పురుషోత్తమరావు, నకరికల్లు మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, యువజన నాయకులు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు ఉన్నారు.

## 10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 23 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లాలో మే 23వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు జరగనున్న 10వ తరగతి పరీక్షలను సంబంధిత శాఖల అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు వరుణ్ రెడ్డి, రాజేశం, అదనపు ఎస్పీ (అడ్మిన్) అచ్చేశ్వర్ రావు, జిల్లా రెవెన్యూ అధికారి సురేష్ లతో కలిసి పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సమన్వాయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ పై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలని, పరీక్షా కేంద్రాలలో తరగతి గదులను పరిశీలించాలని, త్రాగునీరు, విద్యుత్తు, పరిసరాల పరిశుభ్రత, వైద్య శిబిరాలు వంటి, మౌలిక వసతులు ఏర్పాటుపై పర్యవేక్షించాలని తెలిపారు. ప్రశ్నాపత్రాలు భారీ బందోబస్తు తో పోలీసుశాఖ భద్రతతో ఆయా పరీక్ష కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు సకాలంలో బస్సులను ఏర్పాటు చేయాలని, అధికారులు బస్సుల పనితీరును పరీక్షించాలని అన్నారు. పరీక్షల నిర్వహణ కోసం అవసరమైన సిట్టింగ్ స్క్వాడ్, బృందాలను నియమించడం జరిగిందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా, వైద్య, పోలీస్, రవాణా శాఖల, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత చదువులు చదివి గ్రామానికి మంచి పేరు తేవాలి: సర్పంచ్ మర్రి తిరుపతిరావు



బోనకల్, ఏప్రిల్ 23 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలో కె వి ఎం జడ్ పి ఎస్ ఎస్ ఆళ్లపాడు పాఠశాల నందు 10వ తరగతి విద్యార్థి లకు విడ్కకోలు చేప్పి 9తరగతి పిల్లలకు వేల్కమ్ తో సబ ఏర్పాటు చేశారు. సభాధ్యక్షులు పాధనోపాద్యులు రమేష్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా సర్పంచ్ మర్రి తిరుపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు ప్రభుత్వం పాఠాశాలలో చదువు తున్న విద్యార్థులు మంచి భవిష్యత్తు కోసం ఉన్నత చదువులు కోసం ఒక మంచి మార్పు కోసం మంచి అలవాట్లు చేసుకోని ఆవరో దించాలని, ఉన్నా తమైన మార్గాలను ఏంచుకోని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రి స్కూల్ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు పాల్గొన్నారు. పిల్లలు అంగన్వాడి కేంద్రం లో ఏలా చదువు తున్నారు అని వారిని అడిగి తెలుసుకున్నారు. పిల్లకి వారు నేర్పిన కథలు అచ్చ లు క్రమశిక్షణ చర్యలు బాగా ఉన్నాయని టిచ్చర్ల ను ఆబినందిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ బండి పుల్లయ్య, ప్రాదనోపాద్యులు రమేష్, టి ఈ టి మాధవరావు, శ్రీ దేవీ, మురళి, శ్రీనివాసరావు, చంద్రశేఖర్, రమేష్, అంగన్వాడీ టీచర్లు పద్మ ,హుస్సేన్, బీ గౌరమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కక్ష్య పూరిత రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

ఒక పథకం ప్రకారం టీఆర్ ఎస్ ప్రతిరోజూ బీజేపీపై బురద జల్లే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధుల విషయంలో గజ్వేల్ నియోజకవర్గానికి, దుబ్బాక నియోజకవర్గానికి ఎంత ఖర్చు పెట్టారో లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం తీరు వల్ల హైదరాబాద్ ప్రజలు డ్రైనేజీ వాటర్ తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తెలంగాణలో దళిత విద్యార్థులకు కేంద్రం స్కాలర్ షిప్పులు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని మండిపడ్డారు. లక్షకోట్లతో జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టామని కిషన్ రెడ్డి చెప్పారు. ఈ నెల 29వ తేదీ ఉదయం 10 గంటలకు 10 వేల కోట్ల విలువైన రోడ్ల నిర్మాణాలకు కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. పంజాబ్ లో రైతులు చనిపోతే ఆర్థిక సాయం అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. తెలంగాణ ఉద్యమం కోసం చనిపోయిన అమరవీరులకు మాత్రం పూర్థిస్తాయిలో ఆర్థిక సాయం అందించడం లేదన్నారు. పథకం ప్రకారం సీఎం కేసీఆర్ కుటుంబం రాష్ట్ర మంత్రులతో కేంద్రాన్ని, ప్రధాని నరేంద్ర మోడీని తిట్టిస్తోందని మండిపడ్డారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయని, చమురు ధరలు ఎంత పెరిగితే వాటిపై తెలంగాణ ప్రభుత్వం అదే లెక్కన పన్ను వసూలు చేస్తోందన్నారు. యాదగిరి గుట్టకు ఎంఎంటీఎస్ రైలు వేయడం కోసం సహకారం అందించమంటే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు నిర్మాణం అఫ్జల్ గంజ్ లో ఎందుకు అగిపోయిందో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హుజురాబాద్ లో బీజేపీ గెలుపు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి అభద్రతా భావంతో ఉందన్నారు.

# కోటమర్పల్లిలో ఉచిత వైద్య శిబిరం

## సర్పంచ్ విజయలక్ష్మి రాచయ్య




వికారాబాద్ బ్యూరో 23 ఏప్రిల్ ప్రజాపాలన : ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా కోటమర్పల్లిలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించామని గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి రాచయ్య అన్నారు. శనివారం మర్పల్లి మండల పరిధిలోని కోటమర్పల్లి గ్రామంలో సబితా ఆనంద్ ఫౌండేషన్ అధ్వర్యంలో డాక్టర్ సబితా ఆనంద్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మొత్తం 530 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారని పేర్కొన్నారు. ఇందులో మహిళలు 350, పురుషులు 180 మంది ఉన్నారని వివరించారు. వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారని స్పష్టం చేశారు. వైద్య పరీక్షలో ఎక్కువ మందికి రక్తపోటు సమస్యలు ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఉచిత వైద్య శిబిరానికి వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హాజరై రోగులను పరీక్షించి తగు వైద్య సూచనలు చేశారు. ఉదయం 7.30 నుండి 12 గంటలవరకు ఓపికగా అందరికి వైద్య పరీక్షలు నిర్వహించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మధుకర్,ఎంపీటీసీ సుజాతవెంకట్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బి.రాచయ్య, ఉప సర్పంచ్ అంజిరెడ్డి, వార్డు మెంబర్లు జైహింద్ రెడ్డి, రాహుల్, పులమ్మ, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తైసిన్, శ్రీశైలం, ఆశ వర్కర్లు లావణ్య, కిష్టమ్మ, వినోద, విఒఎ నర్సింహా, రమేష్ గౌడ్, తుల్జారాం, నర్సింహా, బాలరాజు, రాజు, రవి, దశరథం, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో నిన్న (శుక్రవారం) అవుజిగారి గోవింద్ రెడ్డి మృతిమృతి చెందడంతో వారి ఇంటికి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## విధులకు గైర్హాజర్ అయిన ఏఆర్ఎస్ఐ సస్పెన్షన్

కరీంనగర్,ఏప్రిల్ 23 ప్రజాపాలన: కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ లోని సిటీ ఆర్మ్డ్ రిజర్వ్(సిఏఆర్) విభాగంలో ఏఆర్ఎస్ఐ గా పనిచేస్తున్న జి రమేష్ విధులకు గైర్హాజర్ అయినందుకు సస్పెన్షన్ పోలీస్ కమీషనర్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16న హనుమాన్ జయంతి సందర్భంగా హైదరాబాద్ లో జరిగిన శోభాయాత్ర బందోబస్తు విధులకోసం ఆయన 14న వెళ్ళాల్సి ఉంది. అయితే ఆయన అధికారుల ఆదేశాలను విస్మరించి విధులకు గైర్హాజర్ అవడంతో శాఖాపరమైన క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఆయనన సస్పెన్షన్ విధించామన్నారు.క్రమశిక్షణ విస్మరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని కరీంనగర్ పోలీస్ కమీషనర్ వి సత్యనారాయణ స్పష్టం చేశారు. క్రమశిక్షణ విస్మరించే పోలీసులపై శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ వివరించారు. అన్ని స్థాయిలకు చెందిన పోలీసులు క్రమశిక్షణతో మెదులుతూ విధులు నిర్వహించాలని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాయల శేషగిరిరావు..



తల్లాడ, ఏప్రిల్ 23 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని గంగాదేవి పాడు సొసైటీ పరిధిలో నూతనకల్లు గ్రామంలో గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతులను అన్ని విధాలా ఆదుకుంటూ యాసంగి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారన్నారు. క్వింటాకు 1960 మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై మధుసూదన్, రామచంద్రరావు, అధికారులు వ్యవసాయ అధికారి తాజుద్దీన్, గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, ఎంపిటిసి మోహన్, మార్కెట్ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, ఆత్మ డైరెక్టర్ శెట్టిపల్లి లక్ష్మణ్ రావు, రైతుబంధు కన్వీనర్ తమ్మినేని పాపారావు, రైతులు నారపోగు జమలయ్య, కల్యాణపు శ్రీనివాసరావు, కల్యాణపు వెంకటయ్య, పాల్గొన్నారు.

## రామాలయం ప్రతిష్ఠ మహోత్సవంలో మాజీ ఎంపీ పొంగులేటి



బోనకల్, ఏప్రిల్ 23 ప్రజా పాలన ప్రతినిధి: శ్రీ శ్రీ శ్రీ విజయ కోదండరామ స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవానికి తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామంలో జరిగిన రామాలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. జనసందోహం, డప్పు చప్పుళ్ల నడుమ పూలతో పొంగులేటికి ఆ గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధానార్చకులు, వేదపండితుల సమక్షంలో పొంగులేటి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో పొంగులేటిని ఘనంగా సత్కరించారు. గోపూజ అనంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమాన్ని పొంగులేటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు, కొణిజర్ల ఎంపీపీ గోసుమధు, జానకీపురం సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు, బోనకల్ సర్పంచ్ సైదా నాయక్ ,రాయన పేట సర్పంచ్ కిన్నెర వాణిపాపారావు, మండల నాయకులు ఉమ్మినేని కృష్ణ, బోయినపల్లి మురళీ, కన్నీటి సురేష్, సాధినేని రాంబాబు, గడ్డం వెంకటేశ్వర్లు, తోటకూర వెంకటేశ్వరరావు, కోయినేని ప్రదీప్, భాగం నాగేశ్వరరావు, తమ్మారపు బ్రహ్మయ్య, ఎన్.కె. పకీర్ సాహెబ్, ఎన్.కె. మస్తాన్, సాహెబ్, షేక్ భాష, కరివేద శ్రీహరి, బీరెల్లి కృష్ణ, వాసు, రేగళ్ల వీరయ్య, చావా నరసింహారావు, పర్సాగాని గోపి, బ్రాహ్మణపల్లి కృష్ణ, యన్నం కోటేశ్వరరావు, సంద్ర కృష్ణ, మోరు రామకృష్ణ, సైన్యపు కృష్ణ, గుడిపూడి రాజేశ్, కొల్లూరు వెంకటేశ్వర్లు, పాపినేని ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## తొలిసారి దెందుకూరు ప్రభుత్వ హాస్పిటల్ లో ఉచిత కాన్పు



మధిర ఏప్రిల్ 23 ప్రజా పాల న ప్రతినిధి మండలం పరిధిలో దెందుకూరుగ్రామం లో శనివారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలు మేరకు ప్రభుత్వం హాస్పిటల్లోనే కాన్పులు జరగాలి అనే దృడ సంకల్పంతో పిహెచ్సి దెందుకూరు వైద్యులు డా. శశి దర్ మరియు పారా మెడికల్ బృందం మండలంలోని మహా దేవపురం సబ్ సెంటర్ నందు రాయపట్నం గ్రామం పుట్టింటి అడపడుచు కంచం కోమలి భర్త సతీష్ రెండవ కానుపు నిండు నెలల పండంటి ఆడ బిడ్డ కు నార్మల్ డెలివరీతో జన్మ ఇచ్చింది. ఈ కేసును ఉదయం స్థానిక ఎఎన్ఎమ్ విజయకుమారి, ఆశ వర్కర్ నానమ్మ మోటివేషన్ ద్వారా 108తో దెందుకూరు పిహెచ్సి కి తరలించగా డా. శశిధర్ స్టాఫ్ నర్స్ బృందం రజని అనూష సృజన హెల్త్ విజిటర్ కౌసల్య పిహెచ్ఎన్ గోలి రమాదేవి హెచ్ఎస్ లంకా కొండయ్య,ఆశ ఫెసిలిటేటర్ వి విజయ్ కుమారీ స్వీపర్ బసవమ్మ పాల్గొనీ నార్మల్ డెలివరీ జరిగించారు. పాప 2కేజీలు 5%శీ% గ్రాములు బరువుతో ఆరోగ్యము గా వుంది. వెంటనే బెస్ట్ ఫీడింగ్ మరియు జీరో డోస్ మొట్ట మొదటి గా వేసే టీకాలు వేసారు గర్భిణీ స్త్రీ బంధువులు చాలా ఆనంద%శీ% వ్యక్తం చేసి నారు. మొట్ట మొదటి గా పిహెచ్సి దెందుకూరు లో ఉచిత నార్మల్ డెలివరీ చేసిన డా. శశిదర్ వైద్య బృందం ను సర్పంచ్ శ్రీమతి కోట విజయశాంతి వెంకట కిష్టా దంపతులు. ఎంపీటీసీ అల్లు రమాదేవి అంకు బాబు ఎంపీడీఓ విజయభాస్కర్ రెడ్డి అభినందనలు తెలిపి నారు.

## విద్యార్థులకు కు బుక్స్ పంపిణీ చేసిన ఎమ్మెన్నార్ టీం




ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 23 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఈ ప్రాంత అభివృద్ధి ప్రదాతలు, అభివృద్ధికి సూర్య చంద్రులు, సరస్వతీ పుత్రులు ,మర్రి నిత్య నిరంజన్ రెడ్డి పెళ్లి రోజు సందర్భంగా మంచాల మండలం రంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెన్నార్ యువసేన నాయకులు ఇటికల గోవర్ధన్ రెడ్డి తన సొంత ఖర్చులతో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈరోజు పరీక్ష ప్యాడ్లు ,పెన్సిల్, పెన్నులు, స్కేల్,మరియు స్టడీ సామగ్రిని అందజేశారు,ఈ కార్యక్రమంలో దాద్ పల్లి ఉప సర్పంచ్ నార్సింగ్ శేఖర్ గౌడ్,మంచాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోర చరణ్ ముదిరాజ్, ఎమ్మెన్నార్ యువసేన నాయకులు ఓరుగంటి మహేష్ గౌడ్ పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఎమ్మెన్నార్ యువసేన నాయకులు మాట్లాడుతూ 10/10 మార్కులు సాధించిన వారికి గిఫ్ట్ మరియు ప్రైజ్ మని అందజేస్తామని తెలిపారు,ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు మర్రి నిత్య నిరంజన్ రెడ్డి దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విమల ,మరియు ఉపాధ్యాయులు కృష్ణయ్య, రాజేశ్వర్ రెడ్డి ,మంజుల, గోపాల్,కిరణ్ కుమార్ రెడ్డి, బాలు ,శైలజ ,జనార్ధన్, రంగరాజు ,వెంకటేష్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన మెటీరియల్స్ ను అందచేసినందుకు ఎమ్మెన్నార్ యువసేన టీం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు,

## పేదల పెన్నిది చల్మెడ సేవలు అభినందనీయం: సుడా చైర్మన్ జివికె

కరీంనగర్,ఏప్రిల్ 23 ప్రజాపాలన: టిఆర్ఎస్ నాయకులు ఉప్పరి రవి,కొమ్ము సునీల్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ చైర్మన్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు జన్మదిన వేడుకలను స్థానిక తెలంగాణ చౌక్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికివాయిల్ ఓవర్.. ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,సుడా ఛైర్మన్ జీవి రామకృష్ణ రావు, చల్మెడ అభిమానులు టిఆర్ఎస్ నేతలు కార్యకర్తలు జన్మదిన కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.జీవి రామకృష్ణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ చల్మెడ లక్ష్మీ నరసింహారావు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని, సమాజిక సేవలో ఎప్పుడూ ముందుండే వ్యక్తి అని, సేవా కార్యక్రమాలు తన సొంత సేవా సంస్థ ద్వారా ఎన్నో సేవ కార్యక్రమాలు చేశారని కొనియాడారు. పేదల పెన్నిదిగా ఎంతో మంది అనాదలకు అండగా నిలిచిన వ్యక్తి లక్ష్మి నరసింహారావుమరువ లేనివని ఆయన అభినందించారు.ఎంతో నిరుపేద రోగులకు తన చల్మెడ మెడికల్ కళాశాల,ఆసుపత్రి ద్వారా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రాణాలు పోసిన దాత లక్ష్మి నరసిమహారావని కొనియాడారు. అభిమానులు , టిఆర్ఎస్ . అలాగే చల్మెడ లక్ష్మీ నరసింహారావు భవిష్యత్తులో రాజకీయంగాను ఆర్థికంగా ఉన్నత శిఖరాలను అదిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దావు రామిరెడ్డి, జువ్వాడి మారుతి రావు, ఖాలిద్, యాకూబ్ పాషా, గున్నాల రమేష్, ప్రమోద్ రావు, మూల రవీందర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, ఎనగంటి సందీప్,కుర్ర తిరుపతి, కరీం,గుమ్మడి రాజ్ కుమార్, దుర్గం మనోహర్, రాకేష్ , విజయ్,అనిల్తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబ ఆడపిల్లల పెళ్లికి ఆర్థిక సహాయం



ఇబ్రహీంపట్నం 23 ప్రజా పాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలములోని ఎల్లమ్మతండా గ్రామములో ఈ రోజు రాంబ్రదర్స్ ఫౌండేషన్ ద్వారా అమ్మాయి పెళ్లి కనుకగా నవ సమాజ్ నిర్మాణ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాంబ్రదర్స్ ఫౌండేషన్ ఫౌండర్ దేవరాం నాయక్ సపావట్ ఆర్థిక సహాయంగా ?5000/- చెక్కును హాస్య హరికిషన్ దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవరాం నాయక్ మాట్లాడుతూ 'రాంబ్రదర్స్ ఫౌండేషన్' ద్వారా గ్రామములోని ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటామని, గ్రామములో ప్రతి పేదింటి ఆడపిల్లల పెండ్లికి భరోసా కల్పించాలన్న లక్ష్యంతో ఈ ఆర్థిక సహాయాన్ని రాంబ్రదర్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాములు నాయక్, రఘు నాయక్, శంకర్ నాయక్, రాజు, మనోహర్, అరుణ్ రామ్ బ్రదర్స్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


## అక్రమ నిర్మాణాలను తనిఖీ చేసిన అధికారులు



వైరా: వైరా మునిసిపాలిటీ పరిధిలోని అక్రమ నిర్మాణాలను, అక్రమ వెంచర్లను మునిసిపల్ కమీషనర్ నడింపల్లి వెంకటపతిరాజు, టౌన్ ప్లానింగ్ అధికారి ఇటికాల భాస్కర్ తనిఖీలు చేశారు. అందులో భాగంగా మునిసిపల్ పరిధిలోని శాంతినగర్ బీసీ కాలనీ ప్రాంతంలో నిన్న రాత్రి అక్రమంగా వేసిన వెంచర్ రాళ్లను తొలగించడం జరిగినది. అనధికార లేఅవుట్ లోని ప్లాట్స్ కు రిజిస్ట్రేషన్ చేయవద్దని సబ్ రిజిస్ట్రార్ వైరా గారికి లేఖ రాయడం జరిగింది. అలాగే ఎవరు కూడా అక్రమ లేఅవుట్ లోని ప్లాట్స్ ను కొనుగోలు చేయవద్దని, అట్టి వాటికి మునిసిపాలిటీ భవన నిర్మాణ అనుమతులు మంజూరీ చేయదని, కావున అటువంటి వాటిని కోనుగోలు చేసి ఇబ్బంది పడవద్దని కమీషనర్ తెలియ చేశారు.. ముందస్తు అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భవనాలను టీం వారిచే ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా కూల్చివేస్తామని కమీషనర్ తెలిపారు.. తనిఖీ లో వారివెంట ఇటికాల భాస్కర్ మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు..

## జిల్లాలో మలేరియా నియంత్రణ జాగ్రత్త చర్యలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 23 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లాలో మలేరియా, ఇతరాత్రా జ్వరాల నియంత్రణ దిశగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్యాయంతో జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఈ నెల 25న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ కేంద్ర కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా గోడ ప్రతులను, (కరపత్రాలను) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దోమల ద్వారా మలేరియా, బోదకాలు, మెదడు వాపు, చికెన్ గున్యా, ఇతరాత్రా వ్యాధులు వ్యాప్తి చెందుతాయని అన్నారు. గ్రామాలలో రోడ్లు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్ర పరచాలని, చెత్తాచెదారం నిల్వ ఉంచరాదని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ పై ప్రజలలో అవగాహన కల్పించాలని, జాగ్రత్తలు తెలియజేయడంతో పాటు వాహన సదస్సులు ఏర్పాటు చేయాలని, ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| బాబురావు గొండ్ల | తల్లాడ మండలం | 9848236015 |
| డి.ప్రవీణ్ కుమార్ | కొడంగల్ | 9666027635 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ఆశ

ఆంధ్రపత్రిక, ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభ దినపత్రికలు ఆ కాలంలో తెలంగాణకు వ్యతిరేకంగా తీవ్రంగా ప్రచారం చేశాయి. సికింద్రాబాద్ నుండి వెలువడే ఆంధ్రభూమి పత్రిక ఒక్కటే తెలంగాణ వారికి కాస్త అనుకూలంగా వార్తలను ఎప్పటికప్పుడు అందిస్తుండేది. ఆంధ్రభూమి మాత్రమే తెలంగాణ వారి పత్రికగా తెలంగాణ ప్రజలు భావించారు. మిగతా పత్రికలన్నీ ఆంధ్రవాళ్ల పత్రికలుగా చూశారు. ఆంధ్రప్రాంతం నుండి వెలువడే అన్ని పత్రికలు తెలంగాణకే ఎక్కువ మేలు జరిగిందని, ఎక్కువ అభివృద్ధి చెందిందని ఆంధ్రకే ఎక్కువ నష్టం జరిగిందని ఏవేవో లెక్కలు ప్రచురించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఖర్చును తెలంగాణ ఖాతాలో చూపేవారు. అలా అనేక అవకతవకల లెక్కలను ఎలా ప్రచురించారో వాటిని వెతికి ఇప్పటికీ పరిశీలించవచ్చు. అయితే 1953లో ఆంధ్రపత్రిక, కృష్ణా పత్రిక తెలంగాణలో ఆంధ్ర కలిస్తే తమ దరిద్రం ఎలా తీరుతుందో తెలంగాణ వనరులను, బడ్జెట్లను హైదరాబాద్ నగరాన్ని ఎలా రెడీమేడ్‌గా వాడుకోవచ్చు పుంఖానుపుంఖాలుగా వార్తలు, వ్యాసాలు రాశారు. ఆనాటికి అవి మరుగున పడ్డాయి.

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో తొలిసారిగా పోలీసు కాల్పులు జరిపింది జగిత్యాలలోనే అని ఆనాటి హైస్కూల్ హెడ్మాస్టర్ జి.ఆర్.నరసయ్య పలుసార్లు గుర్తు చేశారు. ఆయన మా పక్కింటి వాడు. ఆ పోలీసు కాల్పుల విషయం ఆకాశవాణిలో కన్నా పాకిస్తాన్ రేడియోలో అరగంట ముందుగా ప్రసారమైందని అందరూ అనుకున్నారు. చాలామంది ఆశ్చర్యపోయారు. పాకిస్తాన్‌తో సంబంధాలు ఇంత సన్నిహితంగా ఉన్నాయా అని ఆరెస్సెస్ చెప్పే ముస్లిం, పాకిస్తాన్ వ్యతిరేకత నిజమేమోనని అభిప్రాయపడ్డారు.

నేను తొమ్మిదేళ్లపాటు నిరుద్యోగిగా జీవించడానికి, తెలంగాణ ముల్కి ఉద్యమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి తెలంగాణ ఉద్యోగులను ఆంధ్రప్రాంత ఉద్యోగులు ఆక్రమించడానికి మధ్య ప్రత్యక్ష సంబంధం ఉందని ఆనాడు తెలియకుండా చేశాయి పత్రికలు.

1968 నుండి 1971 దాకా ప్రత్యేక తెలంగాణ ఉద్యమం విస్తృతంగా సాగింది. ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి తెలంగాణ ఉద్యమంపై తీవ్ర నిర్బంధాలను ప్రయోగించారు. పోలీసు కాల్పుల్లో 370 మంది చనిపోయారు. విద్యాలయాలు మూతపడ్డాయి. చదువు సాగలేదు.

ఎలాగోలా పరీక్షలు జరిపించాలని ప్రభుత్వం భావించింది. మాస్ కాపీయింగ్ పెరిగింది. దాంతో మార్కుల శాతం విపరీతంగా పెరిగిపోయింది. నాకు 64 శాతం మార్కులు ఉన్నాయి. జైతెలంగాణ ఉద్యమ కాలంలో పోస్టాఫీసు ఉద్యోగాలు 83 శాతం పైగా మార్కులు వచ్చిన వారికి మాత్రమే వచ్చాయి. ఆ తర్వాత మార్కుల శాతం తగ్గలేదు. ఇలా మూడు సంవత్సరాల ఎదురుచూపు నిష్ఫలమైంది.

1965లో జగిత్యాలలో డిగ్రీ కళాశాల ఏర్పడింది. వెలిచాల కొండలరావు (తెలుగు అకాడమి డైరెక్టర్‌గా పని చేసి రిటైర్డ్ అయ్యారు) ప్రిన్సిపాల్‌గా ఉండేవారు. అప్పటికి ప్రైవేటు కళాశాలగానే కొనసాగుతున్నది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కరీంనగర్‌లో ఒకటి, జమ్మికుంటలో ఆదర్శ డిగ్రీ కళాశాల, జగిత్యాల ప్రైవేటు డిగ్రీ కళాశాల... ఈ మూడు మాత్రమే ఉండేవి. కరీంనగర్‌లో విశ్వనాథ సత్యనారాయణ పని చేస్తుండేవాడు. కరీంనగర్‌లో పనిచేస్తుండిన వెలిచాల కొండలరావు జగిత్యాల కాలేజీని అభివృద్ధి పరచడానికి ప్రత్యేకంగా ఆహ్వానించి పిలుచుకోవడం జరిగింది. ఆ సమయంలో కోవెల సంపత్ కుమారాచార్య జగిత్యాలలో హిందీ, తెలుగు లెక్చరర్‌గా చేరారు. ఆంధ్రా, రాయలసీమ ప్రాంతాల నుండి కొంతమంది లెక్చరర్లుగా చేరారు. మిన్నేని విద్యాసాగర్‌రావుకు (సాగర్‌జీ), రంగారావు తదితరులను కొండలరావు ప్రత్యేకంగా ప్రోత్సహించి కళాశాలలో ఉద్యోగాలు ఇచ్చారు.

ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉదృతంగా సాగుతున్నప్పుడు ఆంధ్రభూమి, దక్కన్ క్రానికల్ తప్ప అన్ని పత్రికలు తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా రాస్తుండేవి. ఇప్పటికీ వాళ్ళు పాత పత్రికల్ని ఇంటర్నెట్‌లో పెట్టి ఉంటే, వాళ్ళ రాతలు ఎంత వ్యతిరేకంగా, ఎంత దరిద్రంగా ఉండేవో చూసుకోవచ్చు. కడుపు మండిపోతుంది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు: జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



మధిర ఏప్రిల్ 23 ప్రజా పాలన ప్రతినిధి :మండలం పరిధిలో మాటూరు పేట వంగవీడు గ్రామం లో శనివారం నాడు మన ఊరు మన బడి ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపాఠశాల విద్యలోనే కొత్త ఒరవడి "మన ఊరు – మన బడి"సామాజిక విప్లవంలా పాఠశాలల అభివృద్ధి. పల్లెల్లో మారుతున్న ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు విద్యా వ్యవస్థకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి మాటూర్ పేట, వంగవీడు గ్రామాల్లో జరిగిన మన ఊరు – మన బడి కార్యక్రమంలో లిజడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి టిఆర్ఎప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత నిస్తుందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. మాటూర్ పేట, వంగవీడు గ్రామాల్లో జరిగిన మన ఊరు – మన బడి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని పాఠశాలల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారని అందులో భాగంగా మన ఊరు – మన బడి పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా నాణ్యమైన విద్య అందించాలని అందుకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మన ఊరు – మన బడి తో కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు మారనున్నాయని పేర్కొన్నారు. పాఠశాల విద్యలోనే కొత్త ఒరవడి మన ఊరు – మన బడి అని ఆయన తెలిపారు. భవిష్యత్తు లో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించే అవకాశం కోసం ఎదురుచూసే పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి అవసరమైన మరమ్మతులు చేయడం , డిజిటల్ తరగతుల ద్వారా విద్యార్థులకు పూర్తి స్థాయిలో చదువుకునే వాతావరణాన్ని కల్పించడం , ఎన్ రోల్మెంట్, విద్యార్థుల హాజరు శాతం పెంచడం నాణ్యమైన విద్యాబోధన కల్పించడం లాంటి అంశాలే మన ఊరు – మన బడి ముఖ్య ఉద్దేశాలు అని తెలిపారు. సామాజిక విప్లవంలా పాఠశాలల అభివృద్ధి జరుగుతోందని దీనితో పూర్తిగా పాఠశాలల రూపురేఖలు మారనున్నాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎండిఓ విజయభాస్కర్ రెడ్డి ప్రభాకర్ హెచ్ఎం ఆత్మ కమిటీ చైర్మన్ కోటేశ్వరావు మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరావు రైతుబంధు చైర్మన్ వేణు అప్పారావు వీరారెడ్డి ఇ రావూరు శ్రీనివాస్ భాస్కర్ రెడ్డి నరేందర్ రెడ్డి సర్పంచ్ చారి గ్రామ సర్పంచి ప్రజా ప్రతినిధి పాల్గొన్నారు.

## సాయి గణేష్ ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపి బాద్యులపై చర్యలు తీసుకోవాలి



మధిర ఏప్రిల్ 23 ప్రజా పాలన ప్రతినిధి : మున్సిపాలిటీ పరిధిలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో టిఆర్ఎన్ కార్యాలయంలో కమ్మ సామాజిక సమావేశంలో బిజెపి కాంగ్రెస్ కలిసి లేనిపోని ఆరోపణలతోచనిపోయిన తర్వాత బీజేపీ కార్యకర్త అని ప్రచారం చేసుకుంటున్నారు.కాంగ్రెస్ పార్టీ హయాంలో కూడా సాయి గణేష్ పై కేసులు ఉన్నాయి.మంత్రి అజయ్ పై ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయి..దీనిని కమ్మ సంఘం పూర్తిగా ఖండిస్తుందిఖమ్మంలో బీజేపీ కార్యకర్త సాయి గణేష్ ఆత్మహత్యను ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయని మధిర కమ్మ సంఘం బాద్యులు తెలిపారు.టీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో కాకతీయ కమ్మ సంఘం నాయకులు మాట్లాడుతూ సాయి గణేష్ చనిపోకముందు ఏ పార్టీకి చెందినవాడో తెలియదని కానీ చనిపోయాక బీజేపీ కార్యకర్త అని ప్రతిపక్షాలు ప్రచారం చేస్తూ హత్యారాజకీయలు చేస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికే అతనిపై పదహారు కేసులు నమోదయ్యాయని,కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా అతనిపై కేసులు ఉన్నాయని అన్నారు.జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి అజయ్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని దీన్ని కమ్మ సంఘం పూర్తిగా ఖండిస్తుందని తెలిపారు.సాయి గణేష్ ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపి బాద్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ పుతుంబాక కృష్ణ ప్రసాద్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చావా రామకృష్ణ,కాకతీయ కమ్మ సంఘం అధ్యక్షులు కరివేద వెంకటేశ్వరావు, కార్యదర్శి బోయపాటి వెంకటేశ్వరావుకార్యవర్గ సభ్యులు కరివేద సుధాకర్,బిక్కి ప్రసాద్,మధిర మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి నాగేశ్వరావు,రైతుబంధు మండల కన్వీనర్ చావా వేణు, శివాలయం చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు,నాయకులు నల్లమల శ్రీనివాసరావు, ఆళ్ళ నాగబాబు,పిడికిటి సాంబశివరావు, కొంగర రవి, కర్నాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి పువ్వాడపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు: వార్డ్ కౌన్సిలర్ మల్లాది వాసు



మధిర ఏప్రిల్ 23 ప్రజా పాలన ప్రతినిధి శనివారం నాడు మా అభివృద్ధిమంత్రి జిల్లాలో తుమ్మల తర్వాత అభివృద్ధి బాటలో రాష్ట్రంలోనే ఒక ప్రత్యేకత ఉందని అలాంటి వ్యక్తిని ఆరోపణలు చేయటం సరికాదనిజిల్లాలో అనేక మందికి ప్రాణదానం చేసిన చరిత్ర పువ్వాడ కుటుంబానికి ఉందిజిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది. తుమ్మల, పువ్వాడ, నామరాజకీయ లబ్ధికోసమే పువ్వాడ పై అసత్య ఆరోపణలుపువ్వాడ అజయ్ కి కమ్మ సంఘం అండగా ఉంటుందిరాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని టిఆర్ఎస్ జిల్లా నాయకులు కమ్మ సంఘం నాయకులు కౌన్సిలర్ మల్లాది వాసు హెచ్చరించారు. తెలంగాణలో కమ్మ సామాజిక వర్గాన్ని బలహీనపరిచే కుట్రలు జరుగుతున్నాయని వాటిని అడ్డుకుంటామని మల్లాది వాసు పేర్కొన్నారు శనివారం ఆయన కోయంబత్తూర్ నుండి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ పై ఈగ వాలకుండా కమ్మ సంఘం కాపాడుకుంటుద న్నారు. సామాజిక తెలంగాణ అభివృద్ధిలో కెసిఆర్, కేటీఆర్ తో భుజం భుజం కలిపి కమ్మ సంఘం పనిచేస్తుందన్నారు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న పువ్వాడ అజయ్ కుమార్ పై కాంగ్రెస్ బిజెపి నాయకులు చేస్తున్న ఆరోపణలు అన్నీ అవాస్తవాలేనని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత తుమ్మల నాగేశ్వరావు పువ్వాడ అజయ్ కుమార్ నామా నాగేశ్వరరావుకే దక్కిందన్నారు. రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగతంగా ఎవరిపైన వేధింపులకు పాల్పడలేదని ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధే లక్ష్యంగా కెసిఆర్ కేటీఆర్ సహాయంతో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని ఆయన తెలిపారు. పువ్వాడ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని కొందరు పనిగట్టుకొని విమర్శిస్తున్నారని ఆయన తెలిపారు. జిల్లాలో ఉనికి కోసం కాంగ్రెస్ బీజేపీ చేసే ఆరోపణలు జిల్లా ప్రజలు నమ్మరని మల్లాది వాసు పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలతో పాటు మధిర కమ్మ సంఘం పువ్వాడకు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాజకీయ చైతన్యం కలిగిన ఖమ్మం జిల్లాలో బిజెపి కాంగ్రెస్ నాయకులు చేస్తున్న శవ రాజకీయాలను మేధావులు సైతం తీవ్రంగా ఖండిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పువ్వాడ అజయ్ కుమార్ ను రాజకీయంగా ఎదుర్కోవటం చేతగాని కొన్ని దద్దమ్మ రాజకీయ పార్టీలు పువ్వాడ అజయ్ కుమార్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ప్రజలు వాటిని నమ్మే పరిస్థితిలో లేరని మల్లాది వాసు తెలిపారు

## భరత్ విద్యాసంస్థల అధినేత కుమారుడు మహిళలకు చీరల పంపిణీ



మధిరఏప్రిల్ 23 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోశుక్రవారం సాయంత్రం మడుపల్లి చర్చిలో భరత్ విద్యాసంస్థల అధినేత తనయుడు వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మధిర మున్సిపల్ చైర్పర్సన్ మొండితోక లతా భరత్ సౌజన్య లకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి శీలం వెంకట రెడ్డి విద్యా లత . మున్సిపల్ చైర్ పర్సన్ మొండి తోక లతా వారి చేతుల మీదగా మహిళకు చీరల పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు ఇంచార్జి మేడికొండ కిరణ్ ,కాలువ సాంబశివరావు , తదితరులు పాల్గొన్నారు.

## జిలుగుమాడులో పడకేసిన పారిశుధ్యం

**జాడలేని పారిశుద్ధ్య సిబ్బంది...**
**పొంగిపొర్లుతున్న డ్రైనేజీ కాలువలు**





మధిర ఏప్రిల్ 23 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో లవలు సమస్యలపై మున్సిపల్ కమిషనర్ సిబ్బందికి వేడుకుంటూ మా సమస్య తీర్చాలనిపాత పంచాయతీ కార్యాలయం లోకి చేరిన మురుగునీరు–పందుల స్వైరవిహారం–స్వచ్ఛందంగా కాలువలు బాగుచేసిన గ్రామస్థులు వారానికి ఒకసారి చేత్తసేకరణ–మున్సిపల్ కమిషనర్ దృష్టిసారించాలని ప్రజల వేడుకోలు మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడులో పారిశుద్ధ్యపనులునత్తనడకన సాగుతున్నాయి. మురుగుకాలువలు,చెత్తసేకరణ సక్రమంగా చేయకపోవడంతో పారిశుద్ధ్యం లోపించింది.దీంతో గ్రామంలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి.మురుగుకాలువలు పూడిక తీయకపోవటంతో కాలువలు పొంగి పాత గ్రామపంచాయతీలోకి మురుగునీరు చేరింది.గ్రామంలో పారిశుధ్యం గురించి మున్సిపల్ అధికారులకు చెప్పినా స్పందించకపోవటంతో గ్రామస్థులు స్వచ్ఛందంగా కాలువలు బాగుచేశారు.పారిశుద్ధ్య సిబ్బంది రోజూ చెత్తసేకరణ చేయట్లేదని చెప్పినా పట్టించుకోవట్లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ జిలుగుమాడులో పారిశుద్ధ్యం పై దృష్టిసారించి సమస్యలు పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.


## కోదండ రామ స్వామి దేవాలయం ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్





బోనకల్, ఏప్రిల్ 23 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి శ్రీ శ్రీ శ్రీ కోదండరామ స్వామి దేవాలయ ప్రతిష్ట ,ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం శనివారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు,గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజుకు శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా దేవాలయ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు, తూటికుంట్ల గ్రామ నాయకులు,వివిధ హొదాల్లో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


## అమ్మకి వందనం కార్యక్రమం




మధిరఏప్రిల్ 23 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శనివారం నాడు శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ లో అమ్మకి వందనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ అధినేత బి.అంజన బాబు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూనేటి తరంలో విలువలు కొరవడినవనీ, విలువలతో కూడిన విద్యను అందించాలని, శ్రీనిధి విద్యాసంస్థలను 12 సంవత్సరాల క్రితం స్థాపించి, నేటికీ విలువలతో కూడిన విద్యను అందించేందుకు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి, మా ప్రత్యేకతను చాటుకొంటున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బి. శ్రీనివాసరావు, డైరెక్టర్ లింగస్వామి, అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పవన్ కల్యాణ్ వేగం వెనకున్న సీక్రెట్ ఇదేనా?




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ గతంలో మూడేళ్లు క్రియాశీల రాజకీయాల కోసం కేటాయించి అనంతరం 'వకీల్ సాబ్' రీమేక్ తో మళ్లీ సినిమాల్లోరి రీఎంట్రీ ఇచ్చారు. సినిమాలు పాలిటిక్స్ కి సమాంతరంగా టైమ్ కేటాయిస్తూ సినిమాలు చేస్తున్నారాయన. ఇటీవల 'భీమ్లానాయక్'తో ప్రేక్షకుల ముందుకొచ్చిన పవన్ కల్యాణ్ సినిమాల పరంగా ప్రస్తుతం వేగం పెంచారు. ఇందులో భాగంగానే ఓ సినిమా సెట్స్ పై వుండగానే మరో రెండు రీమేక్ చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు.ప్రస్తుతం క్రిష్ జాగర్లమూడి డైరెక్షన్ లో పవన్ కల్యాణ్ 'హరి హర వీరమల్లు' పేరుతో తెరకెక్కుతున్న పీరియాడిక్ చిత్రంలో నటిస్తున్నారు. కరోనాకు ముందు ఈ మూవీ షూటింగ్ ప్రారంభమైనా ఇప్పటికీ వరుస బ్రేక్ ల కారణంగా ఆలస్యమవుతూ వస్తోంది. తాజాగా ఈ చిత్ర తాజా షెడ్యూల్ ని హైదరాబాద్ లో పద్మశ్రీ తోటతరణి నేతృత్వంలో రూపొందించిన భారీ సెట్ లలో ప్రారంభించారు. ప్రస్తుతం షూటింగ్ జరుగుతోంది. పవన్ పాల్గొనగా కీలక పోరాట ఘట్టాలని చిత్రీకరిస్తున్నారు.నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీని జూలై లేదా ఆగస్టు వరకు కంప్లీట్ చేసి ఇదే ఏడాది దసరాకు ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ఆ వెంటనే మరో రెండు రీమేక్ చిత్రాలని సెట్స్ పైకి తీసుకెళ్లాలని పవన్ కల్యాణ్ ప్లాన్ చేసుకుంటున్నారట. వాటిని కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కుంటున్నారట.సముద్ర ఖని నటించి డైరెక్ట్ చేసిన 'వినోదాయ సితం' ఇందులో ఒకటి కాగా మరొకటి విజయ్ నటించిన 'థేరీ' మూవీ మరొకటి. ఈ సినిమాకు 'సాహెూ' ఫేమ్ సుజీత్ దర్శకత్వం వహించబోతున్నారు.ఇక వీటితో పాటు హరీష్ శంకర్ 'భవదీయుడు భగత్ సింగ్' కూడా 'హరి హర వీరమల్లు'తో పాటు పూర్తి చేయాలనుకుంటున్నారట. ఉన్నట్టుడి పవన్ ఇలా ఎవరో తరుముతున్నట్టుగా స్పీడు పెంచడానికి కారణం 2024 సార్వత్రిక ఎన్నికలే అని తెలిసింది. 2023 వరకు సినిమాలన్నీ పూర్తి చేసి 2024 ఎలక్షన్స్ కి సిద్ధం కావాలని ప్లాన్ చేసుకుంటున్నారట. పవన్ కల్యాణ్ కుంది ఒక్క ఏడాది మాత్రమే.ఈ సమయంలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసేసి తన టార్గెట్ రీచ్ అవ్వాలనుకుంటున్నారు.

# పెళ్లికి ముందు చాలా పాట్లు పడిన జంట!



ఆలియా భట్ - రణబీర్ కపూర్ ఏప్రిల్ 14న వివాహంతో ఒక ఇంటి వాళ్లయ్యారు. నెలల తరబడి ఊహాగానాల తర్వాత కుటుంబ సభ్యులు సన్నిహితుల సమక్షంలో ఏప్రిల్ 13న ముంబైలో వేడుకలు ప్రారంభం కాగా.. వారం పాటు సందడి నెలకొంది. అయితే ఈ పెళ్లికి ముందు ఈ జంట ఎక్కడ ఎలా కలిసారు? తమ ప్రేమాయణంపై తొలి ప్రకటన ఎవరు ఎప్పుడు చేశారు? అన్నది.. పరిశీలిస్తే.. ఈ జంట మొదటిసారిగా 2018లో ముంబైలో సోనమ్ కపూర్- ఆనంద్ అహుజా వివాహ రిసెప్షన్ లో బహిరంగంగా కనిపించారు. అదే సంవత్సరం అలియా ఇన్ స్టాగ్రామ్ లో తన సంబంధాన్ని అధికారికం చేసింది.తిరిగి 2018లో సెప్టెంబర్ 28న నటుడి పుట్టినరోజు సందర్భంగా హ్యాపీ బర్త్ డే సన్ షైన్ అనే సందేశంతో రణబీర్ కపూర్ అందమైన స్నాప్ షాట్ ను అలియా అప్ లోడ్ చేసింది. ఈ జంట అయాన్ ముఖర్జీతో బ్రహ్మాస్త్ర షూటింగ్ కోసం విదేశాల్లో ఉన్నారు అప్పటికి. తన తండ్రి రిషి కపూర్ చివరి చిత్రం శర్మాజీ నమ్ కీన్ కోసం ఇటీవలి ఇంటర్వ్యూలో రణబీర్ కపూర్ ఆ విషయాన్ని వెల్లడించాడు. నేను మీకు డేట్ ఇవ్వలేను కానీ.. ఆలియా నేను సమీప భవిష్యత్తులో వివాహం చేసుకోవాలని ప్లాన్ చేస్తున్నాం. కాబట్టి త్వరలోనే ఇది అనుకుంటున్నాము.. అని తెలిపారు. అలియా భట్- రణబీర్ జంటగా బ్రహ్మాస్త్ర చిత్రంలో కనిపించనున్నారు. ఐదేళ్ల తర్వాత 2021 మార్చి చివరిలో షూటింగ్ పూర్తయింది. ఈ చిత్రం 9 సెప్టెంబర్ 2022న థియేటర్లలోకి రానుంది.

# ఆ విషయంలో సర్కార్ వారి దూకుడేదీ?




బ్యాక్ టు బ్యాక్ భారీ సినిమాలు రిలీజ్ లకు సిద్ధంగా ఉన్నాయి. అయితే వీటిలో ప్రమోషన్స్ పరంగా దూసుకుపోతున్నవి ఏవి.. రేసులో వెనకబడినవి ఏవి అన్నది ఇప్పుడు అభిమానుల్లో హాట్ టాపిక్ గా మారింది. చిరు-చరణ్ నటించిన భారీ చిత్రం ఆచార్య వచ్చే శుక్రవారం (ఏప్రిల్ 29న) విడుదలవుతుండగా.. మహేష్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ సర్కారువారి పాట మే 12న సినిమాల్లోకి రాబోతోంది. దిల్ రాజు ఎఫ్ 3 మే 27న విడుదల కానుంది.అయితే ఈ సినిమాలన్నీ ప్రచారం పరంగా దూకుడును ప్రదర్శిస్తుండగా ఇతరులతో పోలిస్తే రేసులో మహేష్ చాలా వెనకబడి ఉన్నాడని సర్కార్ వారి దూకుడు కనిపించడం లేదని గుసగుస వినిపిస్తోంది. ఇటీవలి కాలంలో మహేష్ కంటే థమన్ ఇన్ స్టా ట్విట్టర్ లో యాక్టివ్ గా ఉండి ప్రమోట్ చేస్తున్నాడు మినహా సర్కార్ వారి ప్రమోషన్ గురించి చెప్పుకోదగ్గది ఏదీ లేదు. ఈ చిత్రం నుండి ఇప్పటివరకు విడుదలైన రెండు పాటలు దృష్టిని ఆకర్షించినా ఈ ప్రమోషన్ సరిపోదన్న విశ్లేషణ సాగుతోంది.ఇటీవల స్టార్ హీరోలంతా బోలెడంత ప్రచారం చేస్తూ సందడిని పెంచారు. ఇప్పుడు అంతా పాన్ ఇండియా బాక్సాఫీస్ లక్ష్యంగా బరిలో దిగిపోతున్నారు. దానికి తగ్గ ప్రచారం చేస్తున్నారు. కానీ ఆ రెండిటిపైనా మహేష్ కి ఏమంత ఆసక్తి ఉన్నట్టు కనిపించడం లేదు. బాక్స్ ఆఫీస్ వద్ద భారీ ఓపెనర్లను పొందడానికి దాదాపు పాతిక రోజుల పాటు నిర్విరామంగా సినిమాను ప్రమోట్ చేయాలి. కానీ మహేష్ అండ్ టీమ్ అలా చేయకపోవడం ఆశ్చర్యపరుస్తోందని అంటున్నారు. కనీసం ఆర్.ఆర్.ర్ - కేజీఎఫ్ టీమ్ లు చేసిన ప్రమోషన్ చూశాక అయినా మహేష్ అండ్ టీమ్ మారలేదా? అంటూ ప్రశ్నిస్తున్నారు ఫ్యాన్స్.తెలుగు రాష్ట్రాల్లో మహేష్ ప్రమోషన్ చేసినా చేయకున్నా అతడి హవాకి ఎదురు లేదు. కానీ ఇప్పుడు పాన్ ఇండియా మార్కెట్ ని కొల్లగొట్టాలంటే దానికి తగ్గ ప్రణాళిక అతడికి అవసరం. ఇక ఈ మూవీ రకరకాల కారణాలతో రిలీజ్ పరంగా వాయిదా పడొచ్చన్న ఊహాగానాలు ఉన్నాయి. దానిని నిజం చేస్తూనే ఇలా సర్కార్ వారి టీమ్ సైలెంటుగా ఉందా? అన్నది వేచి చూడాలి.

గాయకుడు అలా అన్నారేమిటీ..! టాలీవుడ్ స్టార్ హీరో మహేష్ బాబు ఒక సినిమా తర్వాత ఒకటి చేస్తూ నెమ్మదిగా అడుగులు వేస్తున్నా ప్రచారంలో ఇంకా స్లో అనేదే ఇప్పుడు చర్చగా మారింది. ఇతర హీరోలతో పోలిస్తే మహేష్ మరీ అంతగా హైరానా పడడం లేదు. ఒకేసారి మూడు నాలుగు సెట్స్ కి పరుగులు పెట్టడం లేదు. షెడ్యూళ్ల పరంగా సూపర్ కృష్ణకు పూర్తి ఆపోజిట్ గా ఉన్నారని చెప్పాలి. ఇక తన వెంట షాడో నమ్రత మాత్రం స్క్రిప్టులు వింటూ తన పని తాను చేసుకుపోతున్నారు. తదుపరి దర్శకధీరుడు రాజమౌళితో పాన్ ఇండియా సినిమా కోసం మహేష్ సన్నాహకాల్లో ఉన్నారు. ఈలోగానే అతడు నటించిన తాజా చిత్రం సర్కారు వారి పాట 12 మే 2022 న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. సర్కార్ వారి ప్రమోషన్స్ లో భాగంగా రెండు హిట్ పాటలను విడుదల చేసిన మేకర్స్ మరో క్రేజీ ట్రాక్ ని విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. దీని గురించి బుట్ట బొమ్మా గాయకుడు ట్వీట్ చేసారు. నాకు సందేశం పంపే %ూవీదీ% అభిమానులందరికీ సర్కారు వారి పాటలోని పాట ఎప్పుడు రిలీజవుతుందో నాకు నిజంగా క్లూ లేదు. మీరందరూ వినడానికి ఎంత ఆత్రుతగా ఉన్నారో నాకు తెలుసు. నన్ను నమ్మండి.. నేను కూడా! కానీ ప్రతిదానికీ అంతర్గత ప్రణాళిక అనేది ఉంటుంది. అధికారిక ప్రకటన కోసం ఓపికగా వేచి ఉండటమే మనం చేయగలిగింది అని అన్నారు. ఎస్.ఎస్.థమన్ కంపోజ్ చేసిన ఈ డ్యూయెట్ ను త్వరలో విడుదల చేయనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్- 14 రీల్స్ ప్లస్-%+వీదీ% ఎంటర్ టైన్ మెంట్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో కీర్తి సురేష్ కథానాయిక. బ్యాంక్ కుంభకోణం నేపథ్యంలో ఆద్యంతం కమర్షియల్ ఎలిమెంట్స్ తో ఈ మూవీ తెరకెక్కుతోంది. ఎట్టి పరిస్థితుల్లో హిట్టు కొట్టాలన్న కసితో మహేష్ - పరశురామ్ బృందం ఈ మూవీ కోసం సీరియస్ గా వర్క్ చేశారన్నది తెలిసిందే. మరో మూడు వారాల్లో సినిమా థియేటర్లలోకి రానుండడంతో ఫ్యాన్స్ లో క్యూరియాసిటీ నెలకొంది.

# విక్టరీ వెంకటేష్ తో సల్మాన్ భాయ్ పాన్ ఇండియా ప్లాన్?




ఇటీవలి కాలంలో సీన్ అంతా రివర్సులో వెళుతోంది. బాలీవుడ్ వాళ్లు ఏం తీసినా ఉత్తరాది జనం పెద్దగా చూడటం లేదు. అడపా దడపా మాత్రమే సినిమాలు ఘనవిజయాలు సాధిస్తున్నాయి. స్ట్రెయిట్ హిందీ సినిమాలను డామినేట్ చేస్తూ సౌత్ సినిమాలు వెల్లువెత్తుతుంటే .. భారీ వసూళ్లను సాధిస్తుంటే ఓర్వలేని తనం హిందీ హీరోల్లో కనిపిస్తోంది.ఇదిలా ఉండగా.. సౌత్ సినిమాని నార్త్ లో చూస్తున్నా.. నార్త్ సినిమాల్ని సౌత్ లో చూడకపోవడంపై హిందీ హీరోల్లో పెద్ద చర్చ సాగుతోంది. అంతేకాదు.. ఇటీవలి కాలంలో షారూక్ ఖాన్- సల్మాన్ ఖాన్- అమీర్ ఖాన్ సైతం ఓ మెట్టు దిగి వచ్చి సౌత్ కథల్ని దర్శకుల్ని ఎంపిక చేసుకుంటున్నారు. ఇప్పుడు సల్మాన్ ఇంకో మెట్టు దిగి వచ్చి ఏకంగా విక్టరీ వెంకటేష్ తో కలిసి ఓ పాన్ ఇండియా మూవీని ప్లాన్ చేస్తుండడం చర్చనీయాంశమైంది. నిజానికి ఈ చిత్రాన్ని సల్మాన్ స్నేహితుడు సాజిద్ నడియాద్ వాలా నిర్మించాల్సి ఉన్నా కుదరలేదు. ఈ మూవీలో వెంకీ పాత్ర పూర్తి నిడివితో ఉంటుందా? అన్నదానిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంటుంది. ఇందులో సల్మాన్ బావ గారైన ఆయుష్ శర్మ కూడా నటిస్తున్నారు.

# కొణిదెల ప్రమోషన్లపై 'మెగా' అసంతృప్తి




టాలీవుడ్లో పీఆర్ బలం బాగా ఉన్న ఫ్యామిలీగా మెగా కుటుంబానికి పేరుంది. తెలుగులో ఉన్న పీఆర్వోల్లో మెజారిటీ మెగా కాంపౌండ్కు సన్నిహితులు. వాళ్లంతా మెగా అభిమానులు. దీంతో మెగా ఫ్యామిలీ హీరోల నుంచి ఏ సినిమా వచ్చినా పబ్లిసిటీ మోతెక్కిపోతుంటుందనే పేరుంది. యాంటీ ఫ్యాన్స్ పీఆర్ విషయంలో 'మెగా మాఫియా' నడుస్తుంటుందని కౌంటర్లు కూడా వేస్తుంటారు.కానీ స్వయంగా మెగాస్టార్ చిరంజీవి హీరోగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఓ కీలక పాత్రలో నటిస్తూ.. వారి సొంత బేనర్ 'కొణిదెల ప్రొడక్షన్స్'లో నిర్మిత మైన 'ఆచార్య'కు ప్రమోషన్ల హడావుడే కనిపించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇంతకుముందు చిరంజీవి డ్రీమ్ ప్రాజెక్టు భావించిన 'సైరా' సినిమా విషయంలోనూ ఆశించిన స్థాయిలో ప్రమోషన్లు చేయలేదనే అసంతృప్తి స్వయంగా మెగా అభిమానుల్లోనే ఉంది. ఇప్పుడు 'ఆచార్య'కు కూడా పరిస్థితి భిన్నంగా ఏమీ లేదనే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.మొన్న భలే భలే బంజారా పాట అనుకున్న సమయానికి రిలీజ్ కాలేదు. టెక్నికల్ ఇబ్బందేదో తలెత్తింది. కనీసం దీని గురించి సోషల్ మీడియాలో క్లారిఫికేషన్ కమ్యూనికేషన్ కూడా లేదు. ఓపక్క యాంటీ ఫ్యాన్సేమో పీఆర్ విషయంలో మెగా మాఫియా అంటారు. ఇక్కడ చూస్తే పీఆర్ ఇంత పూర్ అంటూ మెగా అభిమానులే పంచులు వేశారు.ఆర్ఆర్ఆర్ కేజీఎఫ్-2 లాంటి భారీ చిత్రాల యుఫోరియా తర్వాత ప్రేక్షకులు రిలాక్సేషన్ మోడ్లో ఉండగా.. వారిని 'ఆచార్య' వైపు మళ్లించడానికి పబ్లిసిటీ కొంచెం గట్టిగా చేయాల్సిన అవసరముంది. ఏదో రకంగా బజ్ పెంచుకుంటే అది ఓపెనింగ్స్ మీద ప్రభావం చూపుతుంది. చిరు సినిమా పైగా చరణ్ కూడా ఉన్నాడు కాబట్టి హైప్డేముంది దానికదే వస్తుందిలే అన్న ధీమా ఉండొచ్చు కానీ.. ఈ సినిమాకు భారీ ఓపెనింగ్స్ రావాలంటే ఘన విజయం సాధించాలంటే పీఆర్తో హైప్ పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ ఇటు కొణిదెల ప్రొడక్షన్స్ కానీ అటు మ్యాట్నీ ఎంటర్టైన్మెంట్స్ కానీ ఈ విషయంలో పెద్దగా స్పందిస్తున్నట్లుగా కనిపించడం లేదు.

# ఆచార్య గెస్టులపై సర్వత్రా ఆసక్తి.!



మెగాస్టార్ చిరంజీవి హీరోగా కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా బ్లాక్ బస్టర్ దర్శకుడు కొరటాల శివ తెరకెక్కించిన లేటెస్ట్ అవైటెడ్ సినిమా "ఆచార్య" కోసం అందరికీ తెలిసిందే. మంచి అంచనాలు నెలకొల్పుకున్నా ఈ చిత్రం నుంచి ఈరోజు గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ని చేస్తున్న సంగతి తెలిసిందే.అయితే దీనికి గాను సినిమా మెయిన్ క్యాస్ట్ ఒక్క కాజల్ మినహా అంతా హాజరు కానుండగా వారితో పాటు సినిమాకి వచ్చే ప్రత్యేక అతిథులకు సంబంధించి మంచి సస్పెన్స్ నెలకొంది. ఇప్పటికే చాలా మంది హీరోలు, దర్శకులు పేర్లు వినిపించాయి. అలాగే మరింత మంది హీరోలు కూడా హాజరు అవుతారని గాసిప్స్ వినిపిస్తున్నాయి.మరి వీటన్నిటిలో ఏది నిజం అవుతుందో అని అభిమానుల్లో అయితే మంచి ఆసక్తి నెలకొంది. మరి వేచి చూడాలి ఎవరు వస్తారో అనేది. ఇక ఈ సినిమాలో మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ కూడా కీలక పాత్రలో నటించగా చరణ్ సరసన పూజా హెగ్డే నటించిన సంగతి తెలిసిందే.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్కు వచ్చే లాభాలను మెంబర్స్కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే | జై భీమ్ | జై బహుజన | జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989